

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 24-02-2025 | సంపుటి - 21 | సంచిక - 306 | రూ : 4 | పేజీలు: 8




## వైభవోపేతంగా
# స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

నల్గొండ, యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణవిమాన గోపురం ఆవిష్కరణ క్రతువు ఆదివారం వైభవోపేతంగా జరిగింది. ఉదయం 11.54 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించి స్వామివారికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం కోసం ఆయన తన సతీమణి గీతతో కలిసి.. ఉదయం 10.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి 11 గంటలకు యాదగిరిగుట్ట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి అతిథిగృహానికి వెళ్లి.. సంప్రదాయ దుస్తులు ధరించిన సీఎం దంపతులు గుట్టపై ఉన్న యాగశాలకు చేరుకుని సుదర్శన లక్ష్మీనారసింహ యాగంలో పాల్గొన్నారు. అనంతరం నేరుగా స్వర్ణ గోపురం పై అంతస్తు వరకు వెళ్లి మహాకుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ

తరువాయి 2లో

# అంతుచిక్కని ఆచూకీ

- కానరాని ఎనిమిది మంది జాడ
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి రక్షణ బృందాలు
- కి.మీ. ఇవతలే ఆగిపోయిన వైనం
- అత్యంత సంక్లిష్టంగా లోపలి పరిస్థితులు
- 4 మీటర్ల మేర బురద, మట్టి, నీళ్లు
- హైకెపాసిటీ మోటార్లతో తొలగింపు చర్యలు
- కుంగిపోయి.. అడ్డుగా పడిన టీబీఎం పరికరాలు
- రంగంలో సైన్యం, నౌకాదళం సహా పలు బృందాలు
- ఘటన స్థలం వద్ద మంత్రి ఉత్తమ్ పర్యవేక్షణ
- సొరంగంలో ఆరు గంటలున్న మంత్రి జూపల్లి

హైదరాబాద్, మహబూబ్‌నగర్: సొరంగంలో చిక్కుకున్న ఎనిమిదిమందిని రక్షించేందుకు చేపట్టిన ప్రయత్నాలు రెండోరోజూ ఫలించలేదు. ఆర్మీ, జాతీయ విపత్తు రక్షణ దళం (ఎన్‌డీఆర్ఎఫ్) తదితర బృందాలు విశ్వప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. టీబీఎం యంత్రం సమీపం వరకు తరువాయి 2లో




# అంగన్ వాడీల్లో కొలువుల పండగ




- 14,236 పోస్టుల భర్తీకి సర్కారు ఆమోదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక.. జిల్లాల వారీగా నోటిఫికేషన్లు

హైదరాబాద్: రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీ సంఖ్యలో పోస్టులను ప్రభుత్వం భర్తీచేయబోతోంది. అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 కలిపి 14,236 పోస్టుల భర్తీ దస్త్రంపై మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లాస్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉద్యోగ నోటిఫికేషన్లు జారీకానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇన్ని ఉద్యోగాల భర్తీకి ప్రయత్నాలు జరగడం ఇదే తొలిసారి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోష్టికాహారం, చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందించేందుకు వీలుగా అంగన్‌వాడీ

తరువాయి 2లో



# జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు విడుదల

* పలు కేటగిరీల్లో టాపర్లుగా ఏపీ అభ్యర్థులు

హైదరాబాద్: జేఈఈ మెయిన్ పేపర్ 2 తొలి విడత ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. కేవలం ఇద్దరికి మాత్రమే 100 పర్సంటైల్ దక్కింది. దేశవ్యాప్తంగా తరువాయి 2లో

## ఈ-క్రాప్' ఆధారంగా సాయం చేస్తేనే..
# మిరప రైతుకు న్యాయం

- రైతుల ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ
- క్వింటాల్‌కు రూ.3 వేలు ఇస్తేనే భరోసా
- కేంద్ర రాష్ట్రాలపై పడే భారం రూ.2,512 కోట్లు

అమరావతి: రైతులకు సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయశాఖ దశాబ్ద కాలం నాటి మార్కెట్ లెక్కలనే వల్లెవేస్తోంది. అక్కడికొచ్చి అమ్ముకుంటేనే రైతుకు సాయం

తరువాయి 2లో



# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 10 గంటలకు గవర్నర్ ప్రసంగం

అమరావతి: శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇవే తొలి

తరువాయి 2లో




## వైకాపా సభ్యులు..
# రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు



: అసభ్య పదజాలం వాడినా సంయమనం పాటించండి
- వారి బురద మనకూ అంటించాలని చూస్తారు
- సామాన్యుడి గొంతుగా జనసేన ఉండాలి
- పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్

అమరావతి: ''వైకాపా సభ్యులు అసెంబ్లీలో అసభ్య పదజాలంతో రెచ్చగొట్టినా సరే.. జనసేన సభ్యులు సంయమనం కోల్పోవద్దు. హుందాగా వ్యవహరించండి. బురదలో తరువాయి 2లో

## ఐక్యతకు ప్రతీక
# మహా కుంభమేళా..

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి

ఛతర్‌పుర్: దేశంలో కొందరు నాయకులు మత సాంస్కృతిక సాంప్రదాయాలను వ్యతిరేకిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాను ఆయన 'సమైక్యతా మహాకుంభ్'గా అభివర్ణించారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ బాగేశ్వర్ ధామ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్

తరువాయి 2లో



# అంతుచిక్కని ఆచూకీ

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లి బాధితుల పేర్లు పెట్టి పిలిచినా లాభం లేకపోయింది. మొత్తం బురదమయంగా ఉండటం, టీబీఎం యంత్రం పై భాగం కుంగిపోవడం, దాంతో పాటు ఇతర పరికరాలు అడ్డంగా పడి ఉండటంతో ముందుకెళ్లలేని పరిస్థితి తలెత్తినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో శనివారం పై కప్పు కూలడంతో లోపల 8 మంది చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారిని రక్షించేందుకు భారత సైన్యం, నౌకాదళం సహా వివిధ రక్షక బృందాలు ముమ్మరంగా సహాయచర్యల్లో నిమగ్నమయ్యాయి.

ఆదివారం వేకువ జామునుంచే సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర సిబ్బంది టార్చిలైట్ల వెలుతురులో బృందాలుగా లోనికి వెళ్తూ రక్షణ చర్యలు ప్రారంభించారు. డ్రోన్లు, స్కానర్లను ఉపయోగించి సొరంగం లోపల పరిస్థితిని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సహాయ చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఆదివారం పలుమార్లు మాట్లాడారు. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయ చర్యలను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు అక్కడే ఉండి పర్యవేక్షించారు.

**గంట గంటకూ పెరుగుతున్న ఉత్కంఠ**

శ్రీశైలం జలాశయం వైపు నుంచి 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో చోటుచేసుకున్న ప్రమాదం నుంచి బాధితులను కాపాడటం అత్యంత క్లిష్టంగా మారింది. సంఘటన చోటుచేసుకుని ఆదివారం రాత్రికి 40 గంటలకుపైగా గడిచిపోయాయి. అయినప్పటికీ ఎటువంటి సానుకూల పరిణామాలు కనిపించలేదు. సొరంగం చివరి భాగంలో పనిచేస్తుండగా పైకప్పు కూలిన సమయంలో సన్నీసింగ్, గురుప్రీత్ సింగ్, సంతోష్ సాహు, అనూజ్ సాహు, జక్తాజస్, సందీప్ సాహు, మనోజ్‌కుమార్, శ్రీనివాస్‌ల ఆచూకీ కనిపించకుండా పోయింది. వీరిలో ఎవరైనా, ఏదైనా ఆసరాగా చేసుకుని సాయం కోసం ఎదురుచూస్తూ ఉండవచ్చన్న ఆశలు వ్యక్తమయ్యాయి. ఈ కోణంలో డ్రోన్‌తోపాటు, స్కానర్లు, నైట్ విజన్ కెమెరాలతో కూడా దళాలు ప్రయత్నించాయి. టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం) వద్దకు దాదాపు చేరుకున్న కొందరు రక్షణ సభ్యులు బురదలోకి దిగే ప్రయత్నాలు కూడా చేశారు. కానీ కటిక చీకటితోపాటు బురదలో కూరుకుపోయే పరిస్థితి ఉండటంతో వెనక్కు వచ్చేశారు. దూరం నుంచి బిగ్గరగా కేకలు వేస్తూ.. బాధితుల నుంచి స్పందన వస్తుందేమోనని చాలా సేపు ప్రయత్నాలు చేశారు. అటువైపు నుంచి స్పందన లేకపోవడంతో వారి పరిస్థితి ఎలా ఉందన్నది తెలియరాలేదు. టీబీఎం పనిచేసే సమయంలో వచ్చే మట్టి, రాళ్లను భూ ఉపరితలంపైకి తరలించే కన్వేయర్ బెల్ట్.. ఇప్పుడు సహాయ చర్యల సందర్భంగా ఎంతో ఉపయోగకరంగా మారింది. లోకోరైలు సాయంతో సొరంగంలోకి రాకపోకలు సాగిస్తున్నారు.

*** ఒక్కొక్కటిగా ప్రతిబంధకాలు తొలగిస్తూ...**

సంఘటన చోటుచేసుకున్న ప్రాంతం నుంచి మూడు కిలోమీటర్ల వెనక్కు బురద, నీళ్లు ఎగదన్నాయని ప్రత్యక్ష సాక్షులు ఇప్పటికే వెల్లడించారు. ఆ నీటిని భారీ మోటార్లు పెట్టి ఎత్తిపోస్తూ శ్రీశైలం జలాశయంలోకి తరలిస్తున్నారు. ఐదు అత్యధిక అశ్వ సామర్థ్యం (హైకెపాసిటీ) ఉన్న పంపులను వినియోగిస్తున్నారు. 13.5 కిలోమీటరు వద్ద ఒక పంపును మధ్యాహ్నం అందుబాటులోకి తీసుకొచ్చారు. లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలిపోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించేందుకు కట్టర్లు కావాల్సి వచ్చింది. నాగర్‌కర్నూల్ సమీపాన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల్లో పనులు చేస్తున్న మేఘా సంస్థకు చెందిన భారీ జనరేటర్‌ను తెప్పించి.. శక్తిమంతమైన కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలోకి తీసుకెళ్లారు. సాయంత్రం తరువాత లోపల ఉన్న ఇనుప కడ్డీలను కట్ చేయడం ప్రారంభించారు. వీటన్నింటినీ తొలగిస్తేనే ప్రమాదస్థలం వరకు రక్షణ బృందాలు వెళ్లడానికి వీలవుతుందని ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

*** సిగ్నల్స్ లేక రక్షణ చర్యలకు ఆటంకం**

దట్టమైన నల్లమల అడవి కావడంతో మొబైల్‌తోపాటు ఏ సిగ్నల్స్ అందుబాటులో లేవు. దీంతో రక్షణదళాలు హై ఫ్రీక్వెన్సీ పరికరాలతో ప్రత్యేకంగా యాంటెనాలు ఏర్పాటు చేసుకున్నాయి. అయినా, సొరంగం మధ్య భాగం వరకే సంకేతాలు పరిమితం అవుతుండటంతో రక్షణ చర్యల పురోగతిలో అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో ప్రత్యేకంగా సమాచార వ్యవస్థ కోసం ఎన్‌డీఆర్ఎఫ్ ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసింది. సొరంగంలో విద్యుత్, సమాచార వ్యవస్థల వైర్లు, పరికరాలు దెబ్బతిన్నాయి.

*** మంత్రుల సమీక్షలు**

సొరంగంలోకి ఎలా వెళ్లాలనే వ్యూహాన్ని రచించేందుకు మంత్రులు ఉత్తమ్, జూపల్లి కృష్ణారావులు సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ దళాల అధిపతులు, నిర్మాణ సంస్థలైన జయప్రకాశ్, రాబిన్‌సన్ ప్రతినిధులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. భూ ఉపరితలంపై నుంచి రంధ్రాలు చేసి లోపలికి వెళ్లడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. సొరంగం లోపలకు చేరుకోవడం.. అక్కడి నుంచి మట్టి, బురదను వెనక్కు వేగంగా తరలించడంపై సమాలోచనలు చేశారు. సొరంగం ప్రాంతానికి సంబంధించిన మ్యాప్‌లను తెప్పించి పరిశీలించారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ అర్వింద్‌కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా పరిస్థితులను సమీక్షించారు.

*** మూడు నేవీ హెలికాప్టర్ల రాక**

మంత్రి ఉత్తమ్ సంప్రదింపులతో కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం నుంచి మూడు హెలికాప్టర్ల ద్వారా నౌకాదళం సభ్యులను ఎస్ఎల్‌బీసీ ప్రాంతానికి పంపించింది. తొలుత సంఘటన ప్రాంతాన్ని హెలికాప్టర్ల నుంచే ఆ దళం పరిశీలించింది. సోమవారం వారు కూడా రంగంలోకి దిగుతారని సమాచారం. భూగర్భ గనుల్లో రక్షణ చర్యలపై అవగాహన ఉన్న సింగరేణి విపత్తు నిర్వహణ బృందం కూడా పలు పరికరాలతో చేరుకుంది. మొత్తంగా సహాయ కార్యక్రమాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ నుంచి 130 మంది, ఎస్‌డీఆర్ఎఫ్ నుంచి 120 మంది, ఆర్మీ నుంచి 24 మంది, సింగరేణి రెస్క్యూ టీం నుంచి 24 మంది, హైడ్రా నుంచి 24 మంది నిమగ్నమయ్యారు.

# ఈ-క్రాప్' ఆధారంగా సాయం చేస్తేనే.. మిరప రైతుకు న్యాయం

(మొదటిపేజీ తరువాయి)

అంటోంది. ఈక్రాప్‌తో ఏ రైతు ఎంత పండించారు? ఎంత అమ్ముకున్నారనే వివరాలు సేకరించి ఆదుకునే అవకాశాలను విస్మరిస్తోంది. పద్ధతి లేని సాగు లెక్కలు, కాలం చెల్లిన కొనుగోలు విధానాలే మిరప రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. రాష్ట్రంలో 2016 నుంచి ఈక్రాప్ అమలవుతోంది. దేశవ్యాప్తంగానూ దీన్ని అమలు చేస్తున్నారు. దీని ఆధారంగా వాస్తవ సాగుదారులకు సాయం చెల్లించవచ్చు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉండవు. రైతులు, కౌలు రైతులకూ సాయం అందుతుంది. రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్, రబీలో 2,17,490 మంది రైతులు 4.18లక్షల ఎకరాల్లో మిరప సాగు చేశారు. ఇదంతా ఈక్రాప్‌లో నమోదైంది. వాస్తవ సాగుదారుల (కౌలు రైతులు కూడా) పేర్లను నమోదు చేశారు. పంట నష్టానికి పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తోంది. మిరప పంటకు సంబంధించిన సాయాన్ని కూడా సగటున ఎకరాకు 20 క్వింటాళ్ల చొప్పున నిర్ణయించి అది ఇస్తే.. రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతుంది. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి ప్రకారం క్వింటాల్‌కు రూ.3 వేలు చెల్లిస్తే ఎకరాకు రూ.60వేలు దక్కుతాయి. దీంతో రైతులకు కొంతమేర భరోసా లభిస్తుంది. మొత్తంగా కేంద్ర, రాష్ట్రాలు రూ.2,512 కోట్లు జమ చేయాల్సి ఉంటుంది.

*** కేంద్రం నిర్ణయం ప్రకారమైతే.. అసలుకే మోసం**

మిరప ధర క్వింటాల్‌కు రూ.11,781కి తగ్గితే మార్కెట్ జోక్యం కింద వ్యత్యాస ధర చెల్లిస్తామని కేంద్రం చెబుతోంది. అంటే రైతు మార్కెట్లో రూ.10వేలకే అమ్ముకుంటే తేడా రూ.1,781 మాత్రమే. ఈ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రం చెరిసగం చొప్పున రైతుకు చెల్లిస్తాయి. సన్నరకాలు, నాణ్యమైన మిరప అయితే క్వింటాల్ రూ.12వేలకు పైనే ఉంది. ఎగుమతులతో మరింత పెరిగే అవకాశమూ ఉంది. అయితే.. కేంద్ర, రాష్ట్రాలు ఎలాగూ రైతుకు బోనస్ రూపంలో సొమ్ము చెల్లిస్తున్నాయి కాబట్టి.. మనం ఎంత తక్కువకు కొన్నా అడిగే వారుండరనే ధైర్యం వ్యాపారుల్లో వస్తుంది. దీంతో ధరలో కోత పెట్టి.. క్వింటాల్ రూ.8 వేలు, రూ.9 వేలు చొప్పునే కొంటారు. అప్పుడు రైతులు మరింత నష్టపోవాల్సి వస్తుంది. 2017,18 సంవత్సరంలో ఇదే జరిగింది. వ్యాపారులు ధరలో కోత పెట్టడంతో మిరప రైతులు అటు మార్కెట్ ధర లేక, ఇటు ప్రభుత్వ సాయం చాలక నష్టపోయారు. అంతకు ముందు పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్రాలు సాయం ప్రకటించినప్పుడూ.. బోనస్ వస్తోందంటూ వ్యాపారులు ధరను తగ్గించారు. ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి ఎదురవుతుంది.


*** మార్కెట్‌లో అమ్ముకున్న వారికే అంటే..**

మిరప రైతుల్లో కొంతమంది గ్రామాల్లోనే పంటను విక్రయిస్తారు. దళారులు వారి దగ్గర నుంచి పంటను కొని మార్కెట్‌కు తెచ్చి అమ్ముకుంటారు. మార్కెట్లో అమ్ముకున్న వారికే సాయం అంటే.. నిజంగా పండించిన రైతులు నష్టపోతారు. దళారులకే సాయం అందుతుంది. ఈక్రాప్‌లో నమోదై, మార్కెట్లో అమ్ముకున్న వారికే సాయం అందించాలనే నిర్ణయం తీసుకున్నా.. ఇప్పటికే గ్రామాల్లో మిరప అమ్ముకున్న రైతులకు ఎలాంటి సాయమూ అందదు. వారు మార్కెట్‌కు వచ్చి అమ్ముకోలేదు. తక్కువ ధరకే అమ్ముకున్నారు. మార్కెట్లో మిరప అమ్ముకున్న రైతులకే సాయం అందిస్తామంటే.. ఆ రైతులు ఎవరనేది చెప్పాల్సింది కమీషన్ వ్యాపారులే. అంటే వారు తమకు అనుకూలమైన రైతుల పేర్లనే నమోదు చేసే అవకాశం ఉంది. ఈక్రాప్‌లో నమోదైన రైతుల పేర్లు తీసుకుని.. వారి పేర్లతో అమ్మకాలు జరిగినట్లు చూపిస్తారు. గతంలోనూ ఇదే జరిగింది. ప్రస్తుతం ఈక్రాప్ ఆధారంగా జరుగుతున్న పత్తి కొనుగోలు దీనికి ఒక ఉదాహరణ. కొందరు వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి పత్తి కొంటున్నారు. ఈక్రాప్‌లో నమోదైన పత్తి రైతుల పేర్లు తీసుకుని.. వారి పేరుతో అమ్మినట్లు సీసీఐ కేంద్రాల్లో నమోదు చేయిస్తున్నారు. నగదు రైతుల ఖాతాల్లో జమ కాగానే వారు బదిలీ చేయించుకుంటున్నారు. ఇందుకు క్వింటాల్‌కు రూ.200 చొప్పున చెల్లిస్తున్నారు. మిరప కొనుగోలులోనూ ఇదే పునరావృతం అవుతుంది. వీటన్నింటినీ కేంద్ర రాష్ట్రాలు పరిశీలించాలి.

# ఐక్యతకు ప్రతీక మహా కుంభమేళా

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌స్టిట్యూట్‌కు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. మహా కుంభమేళా ఐక్యతకు గుర్తుగా, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఇప్పటికే కోట్ల మంది ప్రజలు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేసి సంత్‌ల ఆశీస్సులు తీసుకున్నారని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారని అన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా ప్రధాని మోదీ ఎదురుదాడి చేశారు. బానిస మనస్తత్వం కలిగిన కొందరు ప్రజల విశ్వాసాలు, నమ్మకాలతో పాటు ఆలయాలపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. ''హిందూ మతాన్ని పరిహాసం చేసే నాయకుల వర్గం ఉంది. అది ప్రజలను విభజించే పనిలో నిమగ్నమైంది. చాలా సార్లు విదేశీ శక్తులు కూడా వారితో కలిసి





దేశాన్ని, ధర్మాన్ని బలహీనం చేయాలని చూశాయి. హిందువుల విశ్వాసాలను వ్యతిరేకించే వ్యక్తులు వందల ఏళ్ల నుంచి ఇతర దేశాల్లో ఉంటూ మన విశ్వాసాలు, ఆలయాలు, సంత్‌లు, సంస్కృతితోపాటు సిద్ధాంతాలపై దాడులు చేస్తూనే ఉన్నారు. వారు మన ఉత్సవాలు, సంప్రదాయాలు, ఆచారాలనూ దూషిస్తుంటారు. ఏ ధర్మం, సంస్కృతి అయితే సహజసిద్ధంగా ప్రగతిశీలంగా ఉందో దానిపై బురదజల్లేందుకు సాహసిస్తారు'' అని మండిపడ్డారు. క్యాన్సర్‌కు కారణమయ్యే సిగరెట్, బీడీ, పొగాకు వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రధాని విజ్ఞప్తి చేశారు.

*** విద్యార్థుల కోసం షెడ్యూలును మార్చుకున్న మోదీ**

భోపాల్: పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం ప్రధానమంత్రి నరేంద్రమోదీ భోపాల్‌లో తన కార్యక్రమ షెడ్యూలును 15 నిమిషాలు వాయిదా వేసుకున్నారు. సోమవారం భోపాల్‌లో ప్రపంచ మదుపరుల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. రాష్ట్రీయ మానవ సంగ్రహాలయంలో ''ఇన్వెస్ట్ ఇన్ మధ్యప్రదేశ్, గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025'' పేరుతో జరగనున్న ఈ సదస్సును ప్రారంభించేందుకు ప్రధానమంత్రి వస్తున్నారు. తొలుత నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం భోపాల్‌లోని గవర్నర్ నివాసం నుంచి సదస్సు వేదికకు ప్రధాని ఉదయం 9.45 గంటలకు బయలుదేరాల్సి ఉంది. ''విద్యార్థుల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రధానమంత్రి కార్యక్రమానికి 9.45కు బదులుగా 10 గంటలకు బయలుదేరతారు'' అని ఓ అధికారి తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈ ట్రాఫిక్ ఆంక్షల కారణంగా ఇబ్బంది పడకుండా చూసేందుకే ప్రధాని ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ అధికారి వెల్లడించారు.



## వైభవోపేతంగా స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

పూజలు పూర్తయ్యాక.. గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో జరిగిన స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. 50.5 అడుగుల ఎత్తు, 10,759 చదరపు అడుగుల వైశాల్యం, 68 కిలోల బంగారం, దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో తీర్చిదిద్దిన ఈ గోపురం దేశంలోనే ఎత్తయిన బంగారు విమాన గోపురంగా రికార్డుకెక్కిందని ఆలయ ఈవో భాస్కర్‌రావు ప్రకటించారు. వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ బండారు శోభారాణి పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ పేపర్2 ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఎన్ఐటీల్లో బీఆర్క్ సీట్లకు పేపర్2ఏ, బీప్లానింగ్ సీట్లకు 2బీ పేపర్ నిర్వహించారు. పేపర్2ఏకు 63,481 మంది దరఖాస్తు చేసుకోగా.. 44,144 మంది పరీక్ష రాశారు. పేపర్2బీకి 28,335 మందికి గాను 18,596 మంది హాజరయ్యారు. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) ఫలితాలు విడుదల చేసింది. పేపర్2ఏలో మహారాష్ట్రకు చెందిన పట్నే నీల్ సందేశ్, 2బీలో మధ్యప్రదేశ్‌కు చెందిన సునిధి సింగ్ 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. పేపర్2ఏలో తెలంగాణలో 99.9796 పర్సంటైల్‌తో సాకేత్ వేంపల్లి, ఏపీలో 99.9524 పర్సంటైల్‌తో బేతు యశ్వంత్ సాయి మొదటి స్థానం పొందారు. పేపర్2బీలో ఏపీలో 99.9892 పర్సంటైల్‌తో కాలా సాయి సృజన, తెలంగాణలో 99.7042 పర్సంటైల్‌తో మున్నూర్‌నాయక్ అభయ్‌కౌటిల్య టాపర్లుగా నిలిచారు.

## వైకాపా సభ్యులు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

కూరుకుపోయిన వైకాపా సభ్యులు దాన్ని మనకూ అంటించాలని చూస్తారు. గతంలో చట్టసభల్లో వాళ్ల భాష, విధానం ప్రజలంతా గమనించారు'' అని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జనసేన కేంద్ర కార్యాలయంలో ఆదివారం సాయంత్రం పవన్‌కల్యాణ్ అధ్యక్షతన ఆ పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''వైకాపా ప్రతినిధుల దిగజారుడు వ్యాఖ్యల్ని పట్టించుకోవద్దు. చట్టసభల్లో మాట్లాడే భాష, వాడే పదాల విషయంలో మన సభ్యులు జాగ్రత్తగా ఉండాలి. అభ్యంతరకర పదజాలం వాడొద్దు. నాతో సహా ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన పదాలే వినియోగించాలి. చట్టసభల్లో మనం మాట్లాడేది ప్రజలంతా గమనిస్తున్నారని గుర్తించుకోవాలి. భాష విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలనేదానిపై నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధప్రసాద్, హరిప్రసాద్ గైడ్ చేయాలి'' అని పేర్కొన్నారు. పవన్‌కల్యాణ్ మాటల్లోని ఇతర ప్రధానాంశాలివి..

*** ప్రజాసమస్యలు, ఆకాంక్షలను వినిపించాలి**

ప్రజా సమస్యలు, ఆకాంక్షలు, ఆశలను చట్టసభల్లో వినిపించేలా జనసేన పార్టీకి చెందిన ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.. చర్చల్లో పాల్గొనాలి. సామాన్యుడి గొంతుగా నిలవాలి. శాసనసభ సంప్రదాయాలు, మర్యాద కాపాడుతూ హుందాగా ముందుకు వెళ్దాం. సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుని చర్చల్లో పాల్గొనాలి. ప్రజాప్రయోజన అంశాల్ని జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయాల్లో లేవనెత్తండి. ఇతర అంశాలపై జరిగే చర్చల్లో చురుగ్గా పాల్గొనాలి. సందేహాలుంటే సీనియర్లు నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధప్రసాద్, కందుల దుర్గేష్‌ల సలహాలు తీసుకోవాలి. సభలో నడుచుకోవాల్సిన విధానం, సమస్యలను సభ ముందుకు తీసుకురావాల్సిన పద్ధతిపై వారితో చర్చించాలి.

**ఒకే తరహా సమస్యలన్నీ క్రోడీకరించి మాట్లాడండి**

జనసేన సభ్యులంతా బడ్జెట్‌ను అధ్యయనం చేయాలి. ప్రభుత్వ రాబడులు, ఖర్చులు, శాఖలవారీగా కేటాయింపులు, అప్పులు, ఇతరత్రా అంశాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. బడ్జెట్ పద్దులపై జరిగే చర్చల్లో పాల్గొనాలి. సభ్యులు వారికి ఏయే శాఖలపై అవగాహన, ఆసక్తి ఉన్నాయో వాటి ఆధారంగా చర్చల్లో మాట్లాడాలి.

నియోజకవర్గంలోని ప్రజాసమస్యలు తెలుసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆ తరహా సమస్యలు ఉంటే వాటన్నింటినీ క్రోడీకరించి మాట్లాడండి. ఫలితంగా ప్రతి సభ్యుడి గొంతు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ అర్థమవుతుంది.

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు. వీటి ఏర్పాట్లు, భద్రతా చర్యలపై ఆదివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్నతాధికారులతో సమీక్షించారు. భద్రతా కారణాల దృష్ట్యా అసెంబ్లీ ఆవరణలోకి సభ్యుల పీఏలు, ఇతర వ్యక్తిగత సిబ్బంది, సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. పాస్‌ల జారీని కూడా ఈసారి నియంత్రించినట్లు స్పీకర్ అధికారులకు చెప్పారు. సహకరించాలని సభ్యులకూ విజ్ఞప్తి చేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల నుంచి పెండింగ్‌లో ఉన్న సమాధానాలను నిర్దేశిత సమయంలోగా అందజేయాలని సీఎస్‌ను ఆదేశించారు. సమావేశానంతరం అసెంబ్లీ సచివాలయం కోసం నిర్మిస్తున్న అదనపు భవన సముదాయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మీడియా పాయింట్, క్యాంటీన్‌లను సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు పరిశీలించారు. ఏర్పాట్లలో కొన్ని మార్పులను సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇష్టపడి.. కష్టపడి.. చదివితేనే బంగారు భవిష్యత్ సాధ్యం

- శ్రీ చైతన్య పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
- మండల విద్యాధికారి గురువారావు









చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఇష్టపడి.. కష్టపడి.. చదివితేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ సాధ్యమవుతుందని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గురువారావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలతో సమయాన్ని వృథా చేస్తున్నారని, సెల్ ఫోన్ వ్యాపకాన్ని దూరం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన పూర్తి బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి విద్యార్థికి విద్యతో పాటు అన్ని రంగాల్లో విజ్ఞానం పెంపొందించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. ప్రతిరోజు ఉదయం గంట సమయాన్ని పుస్తకపఠనం ప్రారంభిస్తే, విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థి సమగ్రాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బందిపై ఉందన్నారు. విద్యార్థులకు రాయడంలో, చదవడంలో తప్పులు జరుగుతున్నాయని, వాటిని అధిగమించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల తోడ్పాటు అవసరమన్నారు.

- * చౌటుప్పల్ నుంచి శ్రీ చైతన్య స్టేట్ ఫస్ట్ ఖాయం
- సతీష్, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం*

చౌటుప్పల్ పరిధిలో 2024 25విద్యా సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 9వ తరగతి వరకే విద్యను అందిస్తున్నామని. శ్రీ చైతన్య సంస్థ ప్రారంభంలో కొన్ని సమస్యలు వచ్చాయని, ఆ సమస్యను పరిష్కరించడంలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర మర్చిపోలేదన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య ప్రతిభ బయటపడుతుందన్నారు. పదో తరగతి విద్యార్థులు శ్రీ చైతన్య చాలా నుంచి అద్భుతం చేయబోతున్నారన్నారు. చౌటుప్పల్ ప్రాంతం నుంచి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సాధించబోతున్నారన్నారు. విద్యార్థులు ఎదుగుతున్నప్పుడు వారిలో సమస్యలు కూడా పెరుగుతాయని, వాటి పరిష్కారానికి తల్లిదండ్రుల సైతం కృషి చేయాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, విద్యార్థులకు అవగతమయ్యే విధంగా తెలియ చెప్పడంలో తల్లిదండ్రుల పాత్రకు కూడా కీలకమన్నారు. అనంతరం పాఠశాలకు 100శాతం హాజరైన హాజరైన విద్యార్థులకు షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్ ఎం వెంకట్ రెడ్డి, ఎన్. రవీందర్ రెడ్డి, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, ఉన్నత విద్యా విభాగం అధికారి ఏ రఘువంశి, ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యా విభాగం అధికారి పి కామేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, జెల్ల పరమేశ్వరి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లి గవ్వ తేని బండి సంజయ్‌కు బిఆర్ఎస్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు

- కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: మొన్నటి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు చిల్లి గవ్వ తేని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బిఆర్ఎస్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముస్తాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకులు, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చిన తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై, తెలంగాణను ఐటి రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిరచారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి జాతీయస్థాయిలో వారి పదవుల కొరకు పాకులాడుతున్నారే తప్పా వారికి ఈ ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని అన్నారు. తెలంగాణ నుంచి 8 మందిని బిజెపి ఎంపీలుగా గెలిపిస్తే తెలంగాణ కోసం కొట్లాడి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. అంతేగాకుండా తెలంగాణ నుంచి 8 మందిని కాంగ్రెస్ ఎంపీలగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంపై కనీసం తెలంగాణ గళాన్ని గాని, రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్నటువంటి వివక్షపై గాని నోరు మెదపడం లేదని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గి, సాగునీరు కొరకు అలమటిస్తూ రైతన్నలు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఎండిపోతున్న పొలాలలో నిరసనలు తెలియజేసిన కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మండలాలు తిరుగుతూ ఊపదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప మల్లన్న సాగర్‌కు పోయి అవసరానికి తగ్గట్టుగా నీళ్లు తీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపించడం లేదని, రైతులను కాపాడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు తాళ్ల రాజు, అన్వర్, కంచం నర్సింలు, దోరగోళ్ల బాలయ్య, బండి ఎల్లం, ఎండి.జహంగీర్, పల్లె సత్యం గౌడ్, వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నూతన సిఐ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి: కూకట్ పల్లి నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి. రాజేష్ ని టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. పూల మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ముక్కు సూటిగా పనిచేస్తామన్నారు. పీఎస్ పరిధిలో ప్రధానంగా ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి ప్రజలకు శాంతియుత వాతావరణాన్ని రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నా, జగన్, జక్కుల అశోక్, రమేష్ పాటిల్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివోస్ ట్రైనింగ్ సమావేశం



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈరోజు ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా డిస్టిక్ ఆఫీసర్స్ అందరు కూడా 200 మంది 200 మంది తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మధ్య ప్రదేశ్ తెలంగాణ కర్ణాటక కేరళ నుంచి వివిధ రాష్ట్రాల నుండి అభివృద్ధి కార్యక్రమాల పరంగా సామాజిక సేవలో చేయడానికి సామాజిక సేవలు చేయడానికి కొత్త కొత్త సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు .ఈ సంవత్సరం కాలం మొత్తం నిర్వహించడానికి ఈ ట్రైనింగ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైమండ్ కేస్ సి జి ఎఫ్ ఇరుకుల రామకృష్ణ, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు, ఇంటర్నేషనల్ సెక్రెటరీ అడ్మినిస్ట్రేషన్ గార్లపాటి శ్రీనివాసులు, ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఆక్టివిటీస్ బోడ సాయి సూర్యప్రకాష్, ఇంటర్నేషనల్ ట్రెజరర్ సుజాత రమేష్ బాబు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ప్రారంభం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం నూతన హంగులతో ఏర్పాటు చేసిన బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. బి.ఆర్. కె కన్వెన్షన్ హాల్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛంను అందజేసి, సన్నాయి స్వరాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఆహ్వానించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.


## ఈదురు గాలులు అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో ఈదురుగాలులు అకాల వర్షం కారణంగా పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.రెండు రోజుల పాటు ఈదురు గాలులు అకాల వర్షం కారణంగా కళ్ళాలలో పోసిన మిర్చి పంటకు నష్టం జరిగిందని,అలాగే మొక్కజొన్న మిర్చి తోటలు గాలికి వంగి పోయాయని తెలిపారు.ఇప్పటికే రైతాంగం పంటలకు పెట్టుబడి పెట్టి అమ్మడానికి సిద్ధంగా ఉన్న కల్లాల్లో పంట తడిసి పోవడం వలన సరైన ధర పలకదేమో తాలు పేరుతో తక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మొక్కజొన్న మామిడి రైతులు కూడా వేసిన పంట ఒంగి పోవడంతో మళ్ళీ పంట వేయాల్సిన పరిస్థితి అక్కడక్కడ ఉందని అన్నారు. అందుకని ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే జరిపి పంట నష్టం అంచనా వేయాలని,నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.మళ్ళీ తిరిగి పంట వేయాల్సి వస్తె ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## బేగంపేటలో విద్యార్థులకు ఉచిత భగవద్గీత శ్లోకాల బోధన



రాజాపేట, ప్రజాస్ఫూర్తి: రాజపేట మండలం బేగంపేట గ్రామంలో వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రతి ఆదివారం పిల్లలకు భగవద్గీత శ్లోకాలను ఉచితంగా బోధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బేగంపేట తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెడదీపు సత్యనారాయణ కోరారు. వివరాల కోసం 8247596137నంబర్ కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. భగవద్గీత శ్లోకాల పటణం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆసక్తి చూపాలన్నారు.

## టీజీ సెట్ పరిక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి 6, 7, 8, 9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు.విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

## రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసవరావు నియామకం హర్షనీయం

* **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి, కాప్ర : మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స లర్ గా నియామకం కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారథ్యం వహించే ఉప్పల్ నియోజకవర్గం లో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు. తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్సలర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, అమర్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కార్నర్ డిలైట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్ర: కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ రామ నగర్ కాలని కామన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్నర్ డిలైట్ నీ ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రజినీకాంత్ రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్ స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబాలు



ప్రజాస్ఫూర్తి, కాప్ర : కాలనీ రోడ్లపై చెత్త వేయరాదంటూ మధురానగర్ లో ఆదివారం పారిశుధ్య సిబ్బందితో కలిసి కాలనీ కుటుంబాలు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుటుంబాలు ప్రతినిధులు పలుగు పారా గంపలు చేతబట్టి రోడ్లను ఊడ్చి చెత్త ఎత్తి పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ మధుర నగర్ వర్థిల్లాలి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, ప్లాస్టిక్ ను వదిలేద్దాం, స్వచ్ఛ ఆటో లోనే చెత్తను వేద్దాం అంటూ కాలనీ సంక్షేమ సంఘం బ్యానర్ను పట్టుకొని వీధులలో ప్రదర్శన చేస్తూ అవగాహన కల్పించారు. స్వచ్ఛ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, మధుర నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వాకిటి అనిలారెడ్డి, ఉపాధ్యక్షులు లింగం నాయక్, ఈశ్వర్, శ్రీనివాస్ నాయక్, మంత్ నాయక్, శ్రీనివాస్, నరసయ్య వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

రాజపేట, ప్రజాస్ఫూర్తి: రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష పీజీ సెట్ 2025 ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్ష నిబంధనల ప్రకారం సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. 253విద్యార్థులకు గాను 232మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 158మంది, బాలికలు 74మంది హాజరయ్యారు. 17మంది బాలురు నలుగురు బాలికలు గైరహాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరెంటెంట్ ఎం. వేణు ప్రసాద్ తెలిపారు.

## చిల్లి గవ్వ తేని బండి సంజయ్‌కు బిఆర్ఎస్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు

- **కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు**
- **విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: మొన్నటి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు చిల్లి గవ్వ తేని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బిఆర్ఎస్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముస్తాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకులు, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చిన తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై, తెలంగాణను ఐటి రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిరచారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి జాతీయస్థాయిలో వారి పదవుల కొరకు పాకులాడుతున్నారే తప్పా వారికి ఈ ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని అన్నారు. తెలంగాణ నుంచి 8 మందిని బిజెపి ఎంపీలుగా గెలిపిస్తే తెలంగాణ కోసం కొట్లాడి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. అంతేగాకుండా తెలంగాణ నుంచి 8 మందిని కాంగ్రెస్ ఎంపీలగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంపై కనీసం తెలంగాణ గళాన్ని గాని, రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్నటువంటి వివక్షపై గాని నోరు మెదపడం లేదని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గి, సాగునీరు కొరకు అలమటిస్తూ రైతన్నలు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఎండిపోతున్న పొలాలలో నిరసనలు తెలియజేసిన కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మండలాలు తిరుగుతూ ఊపదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప మల్లన్న సాగర్‌కు పోయి అవసరానికి తగ్గట్టుగా నీళ్లు తీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపించడం లేదని, రైతులను కాపాడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు తాళ్ల రాజు, అన్వర్, కంచం నర్సింలు, దోరగొల్ల బాలయ్య, బండి ఎల్లం, ఎండి.జహంగీర్, పల్లె సత్యం గౌడ్, వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వరల్డ్ థింకింగ్ డే సంబురాలు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: స్కౌట్ ఉద్యమాన్ని స్థాపించిన లార్డ్ బాడెన్‌పావెల్ , గర్ల్ గైడ్స్ ఉద్యమాన్ని స్థాపించిన అతని భార్య లేడీ ఒలేవ్ బాడెన్‌పావెల్ పుట్టినరోజును వరల్డ్ థింకింగ్ డే గా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముందుగా స్కౌట్ ఆనవాయితీ ప్రకారం సర్వమత ప్రార్థనతో ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరి గుండా శ్రీనివాస్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్కౌట్ అండ్ గైడ్స్ ను ఉద్దేశించి అందరూ తప్పకుండా రాష్ట్రపతి అవార్డు వరకు వెళ్ళాలని, అలాగే దేశవ్యాప్తంగా జరిగే జంబోరి వంటి క్యాంప్ లలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. కర్యమానికి విచ్చేసిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ కె. సునీల్ కుమార్ మాట్లాడుతూ స్కౌటింగ్ వల్ల పిల్లలలో క్రమశిక్షణ అలవడుతుందని, భవిష్యత్తులో మంచి మార్గనిర్దేశకులు అవుతారని తెలియచేశారు.తరువాత డిస్ట్రిక్ట్ కమిషనర్ గైడ్, సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారదా మాట్లాడుతూ 'వరల్డ్ థింకింగ్ డే' విషయానికొస్తే 'మన ప్రపంచం మన భవిష్యత్ థీమ్‌తో నిర్వహిస్తున్నారు. దీని ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువతలో పలు అంశాల్లో చైతన్యం తీసుకురావడం. అలాగే ప్రపంచాన్ని మరింత అభివృద్ధిదాయకంగా తీర్చిదిద్దడంలో ఐక్యతకు గల అవసరాన్ని చాటిచెప్పడం అని ఈనాటి ప్రాముఖ్యతను వివరించారు.తదుపరి బోడెన్ పావెల్ విగ్రహాన్ని పూలమాలతో సత్కరించారు.కార్యక్రమంలో థింకింగ్ డే ర్యాలీని నిర్వహించడంతో కార్యక్రమం ముగిసినది.ఈ కార్యక్రమంలో కబ్స్, బుల్బుల్స్, స్కౌట్ , గైడ్స్, రోవర్స్ , రేంజర్స్, యూనిట్ లీడర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముస్లిం మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉపాధి



ప్రజాస్ఫూర్తి, కాప్ర : విద్యావంతులైన నిరుద్యోగ ముస్లిం మైనారిటీ యువతి, యువకులకు మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉపాధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వంశిక ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు కోటి ప్రభాకర్ తెలిపారు. ఆసక్తి గలవారు 18నుంచి 35సంవత్సరాల వయసు కలిగి ఉండి కులం, ఆదాయం, విద్యార్హత ఆధార్, రేషన్ కార్డు, మూడు పాస్ పార్టీ సైజ్ ఫోటోలతో శిక్షణకు హాజరు కావచ్చునని తెలిపారు. మూడు నెలల శిక్షణ పూర్తయిన అనంతరం ప్లేస్ మెంట్ తో పాటు ప్రభుత్వ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. నార్త్ కమల నగర్ లోని కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం పైన ఉన్న వంశీక ఎడ్యుకేషనల్ సొసైటీలో 'డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్' (డిఎంఎం) కోర్సులో ఇంటర్ డిగ్రీ అర్హత కలిగిన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు 93461 85524, 80086 23330లలో సంప్రదించవచ్చన్నారు.

## ప్రేక్షకులకు "నో" ఛాన్స్..

- **కోలిండియాస్థాయి పోటీలు* *అంత రహస్యమా...!***
- **ఖాళీగా దర్శనమిచ్చిన పెవిలియన్**






ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కోలిండియా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలను తిలకించేందుకు సింగరేణి సంస్థ ప్రేక్షకులను అనుమతించకపోవడంతో క్రీడాభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోలిండియా స్థాయిలో గత రెండు రోజులుగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన సీఐఎల్ ఇంటర్ కంపెనీ అథ్లెటిక్స్ మీట్‌లో దేశంలోని 10బొగ్గు గనుల సంస్థలకు చెందిన కార్మిక క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాల్లో నిర్వహించిన పోటీల్లో వందల సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. పలు రాష్ట్రాల నుంచి ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు సింగరేణి సంస్థ చేసిన ఏర్పాట్లపై పెదవివిరుస్తున్నారు. ప్రకాశం స్టేడియంకు మూడు గేట్లు ఉండగా, వాటన్నింటిని మూసివేసి క్రీడాపోటీలు నిర్వహించడం గమనార్హం. కొందరు క్రీడాభిమానులు పోటీలను తిలకించేందుకు ప్రకాశం స్టేడియంకు చేరుకుని లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది ఎవరినీ లోనికి అనుమతించకపోవడం గమనార్హం. దీంతో వారు తీవ్ర నిరాశ చెంది, గేటు బయటి నుంచి, ప్రహరీ గోడల పైనుంచి పోటీలను తిలకించారు. ఇక జాతీయ రహదారికి పక్కనే స్టేడియం ఉండటంతో రోడ్డువెంబడి వెళ్లే ద్విచక్రవాహనదారులు సైతం క్రీడలను ఆసక్తిగా గోడపైనుండే తిలకించారు. ప్రేక్షకులు ఎవరూ లేకపోవడంతో స్టేడియంలో వేసిన పెవిలియన్ ఖాళీగా దర్శనమిచ్చాయి. అదేవిధంగా క్రీడా పోటీలను తిలకించేందుకు లైవ్ స్క్రీన్‌లు సైతం ఏర్పాటు చేసినప్పటికీ అవి వృథాగానే కన్పించాయి. ఒకవైపు పోటీల నిర్వహణపై ఎటువంటి ప్రచారం చేయకపోవడం, క్రీడలపై ఉన్న అభిమానంతో పోటీలను తిలకించేందుకు స్టేడియంకు వచ్చిన వారిని లోనికి అనుమతించకపోవడంతో అసలు క్రీడాపోటీలు ఎందుకు నిర్వహించారంటూ కొందరు సింగరేణి సంస్థ అధికారులను ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి క్రీడాకారులకు సరైన సౌకర్యాలు కల్పించకపోగా, క్రీడాభిమానులను సైతం నిరాశకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి శని, ఆదివారాల్లో రెండురోజులపాటు నిర్వహించిన కోలిండియా స్థాయి పోటీలను సింగరేణి సంస్థ తూతూమంత్రంగా నిర్వహించాయని క్రీడాప్రేక్షకులు, అభిమానులు అంటున్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాస్ఫూర్తి, కాప్ర : జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద శిబిరానికి విశేష స్పందన లభించింది అని జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చక్రిపురంలోని చక్రి విద్యానికేతన్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 114వ బిపి, షుగర్ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు సుమారుగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బర్డ్ ఫ్లూ, ఎండాకాలం వస్తునందున ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండడం, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ, నాయకులు వెంకటరమణ, శేషు, శ్రావణ్ కుమార్, శివ శంకర్ రెడ్డి, సోమయ్యచారి, శివప్రసాద్, మధు, మురళీమోహన్, ప్రభాకర్ మెడికల్ క్యాంప్ ఆర్గనైజర్ కర్ణకర్ రెడ్డి, డాక్టర్లు విద్యాసాగర్, జయరాజ్, దేవిక తదితరులు పాల్గొన్నారు.

# నేడే పీఎం కిసాన్ నిధులు విడుదల

- రైతులకు 19వ విడతగా రూ.22 వేల కోట్లు రిలీజ్
- నిధులు విడుదల చేయనున్న ప్రధాని మోదీ



**నేషనల్ బ్యూరో:** పీఎం కిసాన్ పథకం లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధాని మోడీ ఈ పథకం కింద 19వ విడతగా మొత్తం రూ.22వేల కోట్లను రేపు ఫిబ్రవరి 24 విడుదల చేయనున్నారు. బీహార్‌లోని భాగల్పూర్‌లో జరగనున్న ఒక కార్యక్రమంలో ప్రధాని ఈ నిధులను రిలీజ్ చేస్తారు. అయితే, ఈ ఏడాది చివరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని ఈసారి భాగల్పూర్‌ను వేదికను ఎంచుకున్నారు. రైతులకు ఏటా ఒక్కో విడత రూ.2వేల చొప్పున 3 విడతల్లో 6 వేల రూపాయల సాయం అందించే పీఎం కిసాన్ పథకాన్ని కేంద్ర సర్కార్ 2019 ఫిబ్రవరి 24వ తేదీన ప్రారంభించింది. ఇక, ఇప్పటి వరకు సుమారు 11 కోట్ల మంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46 లక్షల కోట్లను మోడీ ప్రభుత్వం చెల్లించింది. పీఎం కిసాన్ పథకం కింద 19వ విడతగా మొత్తం రూ.22 వేల కోట్లను రేపు ప్రధాని మోడీ రిలీజ్ చేయనున్నారు. కేంద్ర సర్కార్ ఏటా డిసెంబర్ మార్చ్, ఏప్రిల్‌జులై, ఆగస్టు నవంబర్ మధ్యలో రూ.2 వేల చొప్పున పీఎం కిసాన్ ఈ పథకం కింద చెల్లిస్తుంది. తొలి విడతలో రూ.6,324.24 కోట్లతో స్టార్ట్ అయి.. ఈ పథకం 18వ విడత వచ్చే సరికి రూ.20,665.17 కోట్లకు చేరిపోయింది. 2024 ఆగస్టునవంబర్ మధ్య కాలంలో రిలీజ్ చేసిన 18వ విడతలో ఏపీలో 41,22,499 మందికి రూ.836.31 కోట్లు, తెలంగాణలో 30,77,426 మందికి 627.46 కోట్లు ఈ పథకం కింద రిలీజ్ చేశారు.



## ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అతిశీ

- శాసనసభా పక్ష భేటీలో ఏకగ్రీవంగా నిర్ణయం
- 22 మంది ఆప్ ఎమ్మెల్యేల సమావేశం

**నేషనల్ బ్యూరో:** ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి ఆతిశీ ని ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన పార్టీ శాసనసభా పక్ష భేటీలో ఈ ప్రక్రియ నిర్వహించారు. ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆమె పేరును ప్రతిపాదించగా.. మిగతా వారంతా మద్దతు పలికారు. ఢిల్లీలో ప్రతిపక్ష నేతగా ఒక మహిళ ఎన్నికకావడం ఇదే మొదటిసారి. ఆప్ శాసనసభాపక్ష భేటీకి పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఇటీవల ఎన్నికైన 22 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి ఆతిశీ గెలుపొందిన విషయం తెలిసిందే. తనపై విశ్వాసం ఉంచి, ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నందుకు కేజ్రీవాల్‌తోపాటు పార్టీ నేతలకు ఆతిశీ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ప్రజల తరఫున బలమైన గొంతుకను వినిపిస్తామని, ఇచ్చిన హామీలు నెరవేర్చేలా భాజపా సర్కారుపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పాలనకు తెరదించుతూ.. 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భాజపా అధికారంలోకి వచ్చింది. రేఖాగుప్తా నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 24 నుంచి ఢిల్లీ అసెంబ్లీ తొలి సెషన్ ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ సమావేశాల్లో.. గత ఆప్ ప్రభుత్వ పనితీరుపై పెండింగ్‌లో ఉన్న కాగ్ నివేదికలను ప్రవేశపెడతామని అధికార భాజపా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

## కాకినాడ పోర్టు సమీపంలో 92 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**ఏపీ బ్యూరో:** కాకినాడ పోర్టు సమీపంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న నాలుగు లారీలను సీజ్ చేశారు. 'రేషన్ బియ్యం తరలింపుపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీజ్ చేసిన 92 టన్నుల రేషన్ బియ్యాన్ని గిడ్డంగికి తరలించారు.. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు అన్నారు. రూ. 50 లక్షల విలువైన 420 ఫోన్లను విజయవాడ పోలీసులు రికవరీ చేశారు. సాంకేతికత ఆధారంగా ఫోన్లను గుర్తించి రికవరీ చేశాం. ఫోన్ చోరీకి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పెట్టుబడుల పేరుతో సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. దురాశతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. తొలుత రూ. పది, వంద ఇచ్చి.. తర్వాత రూ. వేలు, లక్షలు లాగేస్తారు. రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. బైక్ చోరీ చేస్తే వెంటనే తెలిసే సాంకేతికత అందుబాటులోకి తెస్తున్నాం." అని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. రేషన్ బియ్యం తరలింపుపై కేసు నమోదు చేసినట్లు జేసీ రాహుల్ మీనా తెలిపారు. రేషన్ బియ్యం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.




## రోడ్డు ప్రమాదంలో తండ్రి కళ్లేదుటే కొడుకు మృతి


- లారీ ఢీకొనడంతో కొడుకు మృతి, తండ్రికి గాయాలు
- కర్నూల్ జిల్లా ఆదోనిలో ఘటన

**ఏపీ బ్యూరో:** కర్నూల్ జిల్లా ఆదోని పట్టణంలోని కృష్ణ గుడి వద్ద ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో తండ్రి కళ్లెదుటే కొడుకు చనిపోయాడు. కృష్ణ గుడి సమీపంలో తండ్రి, కొడుకులు బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో 10 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాద సంఘటనతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పట్టణంలోని తండ్రి తన కుమారుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా, వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కుమారుడు కళ్లెదుటే ప్రాణాలు కోల్పోవడంతో తండ్రి క్షోభకు గురయ్యాడు. కుమారుడిని కోల్పోవడం కుటుంబ సభ్యులను తీవ్ర శోకసంద్రంలో ముంచేసింది.

## ప్రజా నాయకుడు ఎర్రన్నాయుడు

- సీఎం చంద్రబాబు నాయుడు
- ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా నివాళులర్పించిన సీఎం

**ఏపీ బ్యూరో:** ప్రజా సేవలో నిజాయతీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నాడని గుర్తుచేశారు. తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియడారు. రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ దిల్లీ రాజకీయాల్లో ఎర్రన్న చెరగని ముద్ర వేసారని గుర్తు చేసుకున్నారు. ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.



## ప్రశాంతంగా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు

**ఏపీ బ్యూరో:** ఏపీలో గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు మెయిన్స్ తొలి పేపర్ జర్గగా.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండో పేపర్ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 175 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. పలు చోట్ల పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఆలస్యంగా వచ్చారు. అధికారులు, పోలీసులు వారిని వెనక్కి పంపించారు.

## ఏపీలో చంద్రన్న పగ, చంద్రన్న దగా నడుస్తోంది

- మాజీ మంత్రి వైసీపీ నేత కురసాల కన్నబాబు



**ఏపీ బ్యూరో:** ఇచ్చిన మాట కోసం నిలబడే వ్యక్తి వైఎస్ జగన్ అని వైసీపీ నేత మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఎనిమిది నెలల్లో కూటమి ప్రభుత్వం పరపతి కోల్పోయిందన్నారు. నారా లోకేశ్ చేసింది యువగళం కాదని.. నిన్న విశాఖ రోడ్లపై వినిపించింది అసలైన యువగళం అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలో చేరికలు, వలసలు సర్వ సాధారణం అని కన్నబాబు చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్‌గా కురసాల కన్నబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 8 నెలల్లో కూటమి ప్రభుత్వం పరపతి కోల్పోయింది. చెప్తే చేస్తాడని వైఎస్ జగన్ నిరూపిస్తే.. చంద్రబాబు నాయుడు చెబితే చేయడు అనేది కన్ఫర్మ్ అయ్యింది. చంద్రబాబు, టీడీపీ మోసాల పుట్ట. నారా లోకేష్ చేసింది యువగళం కాదు.. నిన్న విశాఖ రోడ్లపై వినిపించింది అసలైన యువగళం. రాష్ట్రంలో రెండే పథకాలు అమలు అవుతున్నాయి. ఒకటి చంద్రన్న పగ, రెండోది చంద్రన్న దగా. విశాఖ నుంచి వైసీపీ గళాన్ని గట్టిగా వినిపిస్తాం. రాజకీయ పార్టీలో చేరికలు, వలసలు సర్వ సాధారణం. జనసేన, టీడీపీలో గెలిచిన చాలా మంది వైసీపీ నుంచి వెళ్లిన వారే. జగనన్న సైన్యం మాత్రం ఎక్కడ చెక్కుచెదరలేదు' అని కురసాల కన్నబాబు పేర్కొన్నారు.

## ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ కుమారుడి పెళ్లికి సీఎం హాజరు

**ఏపీ బ్యూరో: టీడీపీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. విజయవాడ నుంచి రేణిగుంటకు బయలుదేరిన సీఎం.. తూకివాకం సమీపంలోని ఆర్వీఆర్ కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.**

## టీటీడీ బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడి ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారం చేసిన దేవాదాయ శాఖ సెక్రటరీ వినయ్ చంద్



**తెలంగాణ బ్యూరో:** టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ శాఖ సెక్రటరీ వి.వినయ్ చంద్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. వి.వినయ్ చంద్‌కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు భాస్కర్, ప్రశాంతి, వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

## అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగులకు
# మస్క్ అల్టిమేటం

- గత వారం ప్రభుత్వం కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్
- ఉద్యోగ సంఘాల నిరసన
- ప్రజా సేవ చేయని మస్క్ మమ్మల్ని ఎలా ప్రశ్నిస్తారని మండిపాటు
- తమకు వచ్చిన మెయిల్ కు స్పందించకూడదని నిర్ణయం



**నేషనల్ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న మస్క్ తాజాగా అక్కడి ప్రభుత్వ ఉద్యోగులకు మరో షాక్ ఇచ్చారు. ఫెడరల్ ఉద్యోగులకు యూఎస్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఓ మెయిల్ పంపారు. అందులో ఉద్యోగులందరూ గతవారం ప్రభుత్వం కోసం తాము ఏం పని చేశారో వివరించాలని అలా చేయలేని పక్షంలో వారు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మెయిల్‌కు సోమవారం రాత్రి 11:59 గంటల్లోపు.. అయిదు వాక్యాల్లో ఉద్యోగులు ప్రత్యుత్తరం ఇవ్వాలని ఆదేశించారు.

**మస్క్ మెయిల్ కు ప్రతిస్పందించకూడదని నిర్ణయం**

యూఎస్‌కు చెందిన అతి పెద్ద ఉద్యోగ సంఘం అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాతీయ అధ్యక్షుడు ఎవెరెట్ కెల్లీ దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు ఫెడరల్ ఉద్యోగుల పట్ల, దేశ ప్రజలకు అందించే క్లిష్టమైన సేవల పట్ల ఆయనకు ఉన్న అయిష్టతను సూచిస్తున్నాయన్నారు. ప్రభుత్వం చట్టవిరుద్ధమైన తొలగింపులకు పాల్పడితే వాటిని సవాలు చేస్తామని పేర్కొన్నారు. తన జీవితంలో ఒక్కసారి కూడా నిజాయితీగా ప్రజాసేవ చేయని ప్రపంచ కుబేరుడు మస్క్‌తో తమ ఉద్యోగులకు విధుల గురించి చెప్పించడం అగౌరవపరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వచ్చిన మెయిల్‌కు ప్రతిస్పందించకూడదని.. ఉద్యోగ సంఘాలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.



## గ్రూప్ 2 మెయిన్స్ కు నవవధువు హాజరు

**ఏపీ బ్యూరో:** ఏపీ వ్యాప్తంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే తిరుపతిలో జరుగుతున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు ఓ వధువు హాజరైంది. చిత్తూరులోని ఓ కల్యాణ మండపంలో ఉదయం పెళ్లి ముహూర్తం కాగానే తిరుపతిలోని శ్రీ పద్మావతి పీజీ, డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి చేరుకుని పరీక్ష రాశారు

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పాముల బ్యాగు కలకలం

**నేషనల్ బ్యూరో:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు అరుదైన జీవ జాతులను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. ఈ ఉదంతంలో ముగ్గురు భారత పౌరులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి వచ్చిన విమానం ఏఐ 303లో ముగ్గురు ప్రయాణికులు అరుదైన జీవ జాతులను అక్రమంగా భారతదేశానికి తీసుకువచ్చారు. వీరి బ్యాగులను చెక్ చేసిన కస్టమ్స్ అధికారులు షాక్ తిన్నారు. ఆ బ్యాగులో పాములు, బల్లులు, కప్పలు, కీటకాలతో పాటు అంతరించిపోతున్న కొన్ని జీవ జాతులు ఉన్నాయి. వీటిని స్వాధీనం చేసుకున్న అధికారులు ఆ జీవ జాతులను వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ అథారిటీకి అప్పగించారు. గతంలోనూ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఇటువంటి ఉదంతాలు చోటుచేసుకున్నాయి.



## కేంద్ర బడ్జెట్ లో అన్ని వర్గాలకు న్యాయం

- విశాఖలో బడ్జెట్ పై మేధావుల సమావేశం
- పాల్గొన్న కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**ఏపీ బ్యూరో:** విశాఖలో నిర్వహించిన బడ్జెట్ పై మేధావుల సమావేశంలో కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు. రైతులకు పెద్ద పీట వేశారని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.5 లక్షలకు పెంచారు. వ్యవసాయ పెట్టుబడి సమకూర్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కేంద్రం ధన్ వ్యయన్ అనే పథకం తీసుకువచ్చింది. ఫసల్ బీమా యోజన యథావిధిగా కొనసాగుతోంది.


యూరియా, డీఏపీ ధరల విషయంలో రాయతీలు ఇస్తోందని పేర్కొన్నారు. మరోవైపు.. విద్యకు పెద్ద ఎత్తున 2014లోనే ప్రాధాన్యత ఇచ్చారు.. దేశంలో 360 యూనివర్సిటీలు మంజూరు చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చే నాటికి 51 వేల మెడికల్ సీట్లు ఉండేవి.. పదేళ్ల కాలంలో లక్షా 10 వేలకు పెంచారని వెల్లడించారు. దేశంలో 18 ఎయిమ్స్, 360 యూనివర్సిటీలు వచ్చాయి.. ఏపీకి 2 ఎయిమ్స్ వచ్చాయని భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. అటల్ ల్యాబ్‌స్‌ను 50 వేలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

# ఏయే విటమిన్ వల్ల ఏంటి లాభం.. వాటిని పొందాలంటే ఏం తినాలి..?

మనం ఆరోగ్యకరమైన జీవనం పొందాలంటే పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. వాటిలో విటమిన్లు అన్నీ శరీరానికి సరిపడా అందితేనే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. ప్రతి విటమిన్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తాయి. ఏ విటమిన్ స్థాయిలు లోపించినా సరే అవి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొన్ని విటమిన్లు లోపించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తే, మరికొన్ని విటమిన్ల వల్ల మనకు అర్థంకాని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. జుట్టు రాలడం, జుట్టు తెల్లబడటం, చర్మం పొడిబారడం, కీళ్ల నొప్పులు రావడం, రోగనిరోధక శక్తి క్షీణించడం ఇలా మరెన్నో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. చాలా మందికి విటమిన్ లోపం ఉందని తెలిసినప్పటికీ ఎటువంటి ఆహారం తినడం ద్వారా ఆ లోపాన్ని పూడ్చుకోగలం అన్న విషయం తెలియక సతమతమవుతుంటారు. ఈ క్రమంలోనే శరీరానికి అన్ని రకాల విటమిన్లు అందాలంటే ఏం చేయాలి? ఏ విటమిన్లతో ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి? వాటిని పొందాలంటే ఏం తినాలి? విటమిన్లు అన్నీ అందేలా చూసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలేంటి? అన్న విషయాలు తెలుసుకుందాం..

విటమిన్ "A": రేచీకటి, అంధత్వం వంటి సమస్యలను దూరం చేయడంలో విటమిన్ 'ఏ' అద్భుతంగా దోహపడుతుంది. మన కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది. ఇవి చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. మన రోగనిరోధక శక్తి బలపరుస్తుంది. దీనిని క్యారెట్, చిలగడదుంప, పాలు, బొప్పాయి, ఆకు కూరల ద్వారా పొందవచ్చు.

విటమిన్ B1 (థయామిన్): బీ1 విటమిన్ మన కండరాలను దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది తృణధాన్యాలు, పప్పులు, డ్రై ఫ్రూట్స్‌లో పుష్కలంగా తభిస్తుంది. బీ1 విమిన్ మనకు తక్షణ శక్తిని అందిస్తుంది.




విటమిన్ B2 (రిబోఫ్లేవిన్): విటమిన్ B2 సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల చర్మం, కళ్ళు, జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేస్తుంది. పాలు, పెరుగు, పచ్చి కూరగాయలలో బాగా లభిస్తుంది.

విటమిన్ B5 (పాంతోతేనిక్ యాసిడ్): విటమిన్ B5 శరీరంలో హార్మోన్లను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడంలోనూ, శక్తిని పెంచడంలోనూ ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనిని గుడ్లు, చేపలు, పప్పులను తినడం ద్వారా పొందొచ్చు.

విటమిన్ B3 (నియాసిన్): విటమిన్ B3 వల్ల మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తుంది. ఇది చేపలు, గుడ్లు, చికెన్, తృణధాన్యాలలో లభిస్తుంది.




విటమిన్ B7: ఈ విటమిన్ మన జుట్టును బలంగా, మెరిసేలా చేస్తుంది. ఇది చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. గింజలు, విత్తనాలు, గుడ్లలో విటమిన్ బీ7 బాగా లభిస్తుంది.

విటమిన్ B9: గర్భధారణ సమయంలో శిశువు మెదడు, వెన్నుపాము అభివృద్ధికి ఈ విటమిన్ సహాయపడుతుంది. అంతేకాకుండా రక్తహీనతను దూరం చేస్తుంది. బచ్చలికూర, బ్రకోలీ, నారింజలో విటమిన్ బీ9 ఎక్కువగా ఉంటుంది.

విటమిన్ B12: ఇది శరీరంలో ఎనర్జీ లెవెల్ పెంచడంలో సహాయపడుతుంది. చేపలు, పాలు, గుడ్లలో ఇది ఎక్కువగా లభిస్తుంది.

విటమిన్ B6 (పిరిడాక్సిన్): అరటి, చేపలు, చికెన్లో విటమిన్ బి6 పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థను, మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. జ్ఞాపక శక్తినీ పెంచుతుంది.

విటమిన్ "C": విటమిన్ సీ రోగనిరోధక శక్తిని పంచుతుంది. ఇది చర్మాన్ని మెరిసేలా కూడా చేస్తుంది. ఎలాంటి గాయమైనా త్వరగా మాన్పించే గుణం విటమిన్ 'సీ'కి ఉంది. నారింజ, నిమ్మ, ఉసిరి, బెర్రీస్, కివి, టమాటా, నల్ల ఎండుద్రాక్షలలో ఇది పుష్కలంగా ఇది కనిపిస్తుంది.

విటమిన్ "D": ఈ విటమిన్ మన ఎముకలు, దంతాలను బలంగా ఉండేలా చేస్తుంది. చేయడానికి పనిచేస్తుంది. శరీరంలో కాల్షియం లోపాన్ని భర్తీ చేసుకోవచ్చు. ఈ విటమిన్‌ను సూర్యరశ్మి ద్వారా పొందవచ్చు. పాలు, చేపలలో కూడా ఇది లభిస్తుంది.




విటమిన్ "E": అందంగా కనిపించాలనుకునే వారు తమ ఆహారంలో విటమిన్ ఇ అధికంగా ఉండే పదార్థాలను చేర్చుకోవాలి. ఈ విటమిన్ చర్మం, జుట్టుకు చాలా ఉపయోగకరం. బాదం, వాల్నట్, పొద్దుతిరుగుడు విత్తనాలలో అధిక మొత్తంలో విటమిన్ "ఇ" ఉంటుంది.

విటమిన్ "K": శరీరంలో రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది. ఎముకలను కూడా దృఢంగా చేస్తుంది. ఆకు కూరలు, సోయాబీన్, బ్రకోలీలో పుష్కలంగా ఇది లభిస్తుంది.

## తిండి తగ్గించాలనుకున్నా వల్ల కావట్లేదా..

# ఈ టిప్స్ పాటించండి..

అధిక బరువు వల్లనో మరే ఇతర కారణాల వల్లనో ఇక నుంచి తిండి తగ్గించాలి, డైట్ మెయింటెన్ చేయాలని అని చాలా మంది అనుకుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని అనుకునే వారు రెండు మూడు రోజులకు ఒకసారైనా అనుకుంటారు. కానీ నోటి రుచి కోరినప్పుడో, ఎదురుగా నచ్చిన ఆహారం ఉన్నప్పుడు, మరే ఇతర సమయాల్లోనే మన ఆలోచన ఎటో కొట్టుకుపోతుంది. ఆహారాన్ని ఒక పట్టు పట్టేస్తాం. మరికొందరు అప్పటి వరకు తక్కువ తినాలి అనుకున్నా.. తినడానికి కూర్చోగానా అనుకున్న దగ్గర బండి ఆగదు. లాగించి పడేస్తారు. ఈ సమస్యను ఫేస్ చేసే వారు కొన్ని టిప్స్ పాటించడం ద్వారా తమ ఆహారంపై నియంత్రణ తెచ్చుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. మన డైట్‌ను మనం అనుకున్నట్లు ప్లాన్ చేసుకోవడం సులువవుతుంది. ఆహారం



నిదానంగా.. నీరు తాగుతూ: ఆహారాన్ని పరుగులు పెడుతున్నట్లు కాకుండా నెమ్మదిగా తినడం అలవాటు చేసుకోండి. ఇలా చేయడం ద్వారా ఆహారాన్ని బాగా నమిలి తినడం ప్రారంభిస్తాం. ఇది ఆహారాన్ని తిన్న భావన కలిగేలా చేస్తుంది. ఆహారం శరీరానికి పడుతుంది. ఎక్కువ సేపు తిన్నట్లుగా కూడా ఉంటుంది. దాంతో పాటుగా ఆహారం తినే మధ్యలో నీరు తాగుతుండాలి. దీని వల్ల పొట్ట త్వరగా నిండినట్లు అనిపించి తక్కువ మోతాదులో తింటాం. అధికంగా తినడం నుంచి ఉపశమనం పొందుతాం.

చిన్నప్లేట్ వాడండి: వీటితో పాటుగా ఆహారం తక్కువ తీసుకోవాలి అనుకునే వారు చిన్న ప్లేట్లు వినియోగించడం మొదలు పెట్టాలి. చిన్న ప్లేట్ వల్ల ఆహారం కూడా తక్కువగానే పెట్టుకుంటాం. దీంతో మరింత కావాలంటే రెండోసారి వడ్డించుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువగా తినాలనే ఆలోచన గుర్తుకు వచ్చి.. మన ఆహారాన్ని నియంత్రించుకోవడం సులభతరమవుతుంది. అలా కాకుండా పెద్దపెద్ద ప్లేట్లు వినియోగిస్తే ఎంత పెట్టుకున్నా కాస్తేగా అన్న ఫీల్ కలిగి కంట్రోల్ తప్పి మళ్ళీ భారీగా తినేసే అవకాశం పెరుగుతుంది. అందుకే తక్కువగా తినాలని అనుకునే వారి చిన్న ప్లేట్లు, బౌల్స్ వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు


ఫైబర్ ఫుడ్: వీటితో పాటుగా ఫైబర్ స్థాయిలు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిదని నిపుణులు చెప్తున్నారు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా కడుపు నిండిన భావన ఎక్కువ సేపు ఉంటుంది. అదే విధంగా తీసుకున్న ఆహారం మెల్లిగా జీర్ణం అవుతూ త్వరగా ఆకలి వేయదు. దీని వల్ల ఎక్కువ తినడాన్ని కంట్రోల్ చేయొచ్చు.

ఫోన్లు, టీవీలో చూడొద్దు: డైట్ మెయింటెయిన్ చేయాలని, తక్కువ తినాలి అనుకునే వారి భోజనం చేసే సమయంలో టీవీ, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి. టీవీ, మొబైల్ చూడటం వల్ల మన దృష్టి అంతా వాటిపైనే ఉంటుంది. దాంతో ఎంత తింటున్నామో చూసుకోకుండా ఎక్కువ ఆహారం తినేస్తాం. అందుకే ఆహారం తినే సమయంలో వీటిని పూర్తిగా దూరం పెట్టాలని, అప్పుడే ఆహారంపై నియంత్రణ సాధ్యమవుతుందని వైద్యులు చెప్తున్నారు.

బబుల్ గమ్: కొంతమందికి చీటికి మాటికి ఆకలి వేస్తుంది. భోజనం చేసిన గంట కల్లా ఆకలిగా అనిపిస్తుంది. వారు బబుల్ గమ్ నమలడం అలవాటు చేసుకోవాలి. బబుల్ గమ్ నములుతూ ఉండటం వల్ల స్నాక్స్ తినాలనే ఆశ తగ్గుతుంది. అంతేకాకుండా బబుల్ వల్ల ఆహారాన్ని కూడా ఎక్కువగా తీసుకోలేమని, దాంతో ఆటోమేటిక్‌గా ఆహారంపై నియంత్రణ వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు

# శిశువుతో ప్రయాణమా.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి

శిశువుతో ప్రయాణం అంటే చాలా పెద్ద టాస్క్. ఇది చాలా మంది తల్లిదండ్రులు చెప్పే మాట. శిశువుతో ట్రావెల్ చేస్తున్నామంటూ పెద్ద మిషన్ ఇంపాజిబుల్‌లానే అనిపిస్తుందని అంటుంటారు. వారు ఎప్పుడు ఏడుస్తారు? ఎలా ఉంటారు? ఇవేమీ అర్థం కావని, అందుకే శిశువుతో ప్రయాణాలు పెట్టుకోమని చెప్తున్నారు. నవజాత శిశువుతో ప్రయాణం అంటే నిజంగానే చాలా కష్టమైన పని. ఎందుకుంటే వారు తమ ఇబ్బందిని చెప్పలేరు కాబట్టి. ఆకలి, వాతావరణం, ఉష్ణోగ్రత, పెద్ద శబ్దాలు, ఒక్కసారిగా వచ్చే మార్పులు ఇలా మరెన్నో కారణాల వల్ల వాళ్లు ఒక్కసారిగా ఏడవడం ప్రారంభిస్తారు. అందుకే శిశువులతో ప్రయాణం అంటే తల్లిదండ్రులు కూడా చాలా ఛాలెంజింగ్‌గా ఫీల్ అవుతారు. ఎంత సముదాయించా, ఏం చేసినా పిల్లలు ఏడుపు ఆపరు. ఇది ఇతర ప్రయాణికులకు అసౌకర్యం కల్పిందన్న భావన, శిశువు ఏడుపు ఆపడం లేదన్న ఆందోళతో తల్లిదండ్రులు సతమతమవుతుంటారు. అయితే శిశువులతో ప్రయాణం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు చెప్తున్నారు. ఈ జాగ్రత్తలు తీసుకోవడం మీ ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అంటున్నారు. మరి ఆ జాగ్రత్తలేంటో తెలుసుకుందామా.



పిల్లలకు ముందుగా టీకాలు వేయాలి. ఈ కాలంలో ఏ ఊర్లో ఎలాంటి రోగాలు వ్యాపిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ, అది వెంటనే పిల్లవాడికి వ్యాపిస్తుంది. ఇంతకీ మనం వెళ్లే ఊరిలో ఏదైనా వైరల్ ఫీవర్ వ్యాపిస్తోందా? ఏదైనా ఇతర అంటు వ్యాధులు ఉన్నాయా తెలుసుకోవాలి. దానికి అనుగుణంగా టీకాలు వేయించుకున్న తర్వాత ప్రయాణం చేయాలి. లేదంటే ట్రిప్ రద్దు చేసుకోవాలి.

మీ గమ్యం గురించి చెప్పకోవాలి. మీ పిల్లలకు అవసరమైన ప్రతిదాన్ని తనిఖీ చేసి.. ప్రయాణాన్ని ప్రారంభించండి. ఇందులో డైపర్‌లు, వైప్స్, పాలు, శిశువు ఆహారం, అదనపు బట్టలు, వారికి అవసరమైన ఏవైనా మందులు వంటి అవసరమైనవి తీసుకెళ్లాలి

మీ ట్రిప్ కోసం ప్యాక్ చేస్తున్నప్పుడు మెల్లగా ప్యాక్ చేయండి. గాబరాగా చేస్తే.. అవసరమైనవి మరిచిపోవచ్చు. క్రమబద్ధంగా ఉండటానికి కంపార్ట్‌మెంట్‌లతో కూడిన బ్యాగ్‌ని ఉపయోగించండి. అవసరమైనప్పుడు వస్తువులను సులభంగా తీసుకోవచ్చు. ప్రయాణంలో మీ బిడ్డను ఆడించేందుకు ఇష్టమైన బొమ్మల వంటి వాటిని ప్యాక్ చేయడం మర్చిపోవద్దు

అంతరాయాలను తగ్గించడానికి మీ పిల్లల నిద్ర లేదా నిద్ర సమయంలో మీ పర్యటనలను ప్లాన్ చేయడానికి ప్రయత్నించండి. మీరు విమానంలో వెళ్లాలి అనుకుంటే.. పిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎందుకంటే గాలిలోకి వెళ్లిన తర్వాత పిల్లల చెవులపై ఒత్తిడి కలగవచ్చు. స్త్రోల్లెర్స్ వంటి వాటిని తీసుకెళ్లండి. పిల్లలతో ప్రయాణించడానికి మార్గదర్శకాలను చదవండి.

కారు, విమానం, రైలు లేదా బస్సులో ప్రయాణిస్తున్నా, శిశువుతో ప్రయాణించే లాజిస్టిక్‌లను పరిగణించండి. మీ కుటుంబానికి అత్యంత అనుకూలమైన రవాణా విధానాన్ని ఎంచుకోండి. మీరు విమానంలో ప్రయాణిస్తున్నట్లయితే, శిశువులతో ప్రయాణించడానికి సంబంధించిన ఎయిర్‌లైన్ విధానాలను తెలుసుకోండి. వస్తువులకు అదనపు ఛార్జీలను చెక్ చేయండి.

పిల్లలకు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శిశువు వయస్సు ఎంత అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. శిశువుకు సరిపోయే సెమీ-సాలిడ్ ఫుడ్ లేదా లిక్విడ్ ఫుడ్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి. ఫ్లైట్, ల్యాండింగ్ సమయంలో మీ బిడ్డకు ఆహారం ఇవ్వడం చెవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. విమానంలో ప్రయాణించే సమయానికి సరిపడా బేబీ ఫుడ్ ప్యాక్ చేయడం మర్చిపోవద్దు.

ప్రయాణం కోసం మీ బిడ్డకు సౌకర్యవంతమైన దుస్తులను వేయండి. ఉష్ణోగ్రత మార్పులను గమనించండి. తదనుగుణంగా దుస్తులు ధరించండి. ప్రయాణ సమయంలో మీ బిడ్డ సౌకర్యవంతంగా ఉండటానికి తేలికపాటి దుప్పటిని తీసుకువెళ్లండి.

ప్రయాణించేటప్పుడు మిమ్మల్ని మీరు కూడా జాగ్రత్తగా చూసుకోవడం మర్చిపోవద్దు. నవజాత శిశువుతో ప్రయాణించడం అంటే ఈజీగా అలసిపోతారు. హైడ్రేటెడ్ గా ఉండండి. మీకు అవసరమైతే సహాయం కోసం అడగండి. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మీరు మీ బిడ్డతో ప్రయాణం చేయడం సులభం అవుతుంది.

పర్యటన సమయంలో మీ పిల్లలు ఆడుకోవడానికి బొమ్మలు, ఇతర వినోద వస్తువులను తీసుకెళ్లండి. లాంగ్ డ్రైవ్‌ల కోసం మీ ఫోన్ లేదా టాబ్లెట్‌లో కొన్ని పిల్లలకు అనుకూలమైన యాప్‌లు లేదా వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోండి.

## దాయాదుల పోరులో
# దుమ్మేసిన కోహ్లీ

రోహిత్ సేన సాధించిన విజయంతో భారత్ అంతటా సంబరాలు మిన్నంటుతున్నాయి. ఈ మ్యాచ్‌లో ఇండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బంతితో కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ శతక్కొట్టాడు. దాంతో హైఓల్టేజ్ మ్యాచ్ కాస్త ఏక పక్షంగా మారింది. ఈ గెలుపుతో గ్రూప్-ఏ నుంచి టీమిండియా సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మరోవైపు పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జోరు కొనసాగుతోంది. గ్రూప్-ఏలో భాగంగా దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన హై ఓల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బంతితో కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ శతక్కొట్టాడు. దాంతో హైఓల్టేజ్ మ్యాచ్ కాస్త ఏక పక్షంగా మారింది. ఈ గెలుపుతో గ్రూప్-ఏ నుంచి టీమిండియా సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మరోవైపు పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకుంది. ట్రోఫీని హోస్ట్ చేస్తున్న పా




తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్‌ని టీమ్‌ఇండియా 42.3 ఓవర్లలో వికెట్లు 4 కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ (100★; 111 బంతుల్లో 7 ఫోర్లు) బౌండరీ బాది శతకం పూర్తి చేసుకోవడంతో మ్యాచ్‌ను ముగించాడు. శ్రేయస్ అయ్యర్ (56; 67 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), శుభ్‌మన్ గిల్ (46; 52 బంతుల్లో 7 ఫోర్లు) రాణించారు. రోహిత్ శర్మ (20; 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్, ఖుల్‌దిష్ షా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో పాక్‌పై ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. ఈ గెలుపుతో భారత్ దాదాపు సెమీస్ చేరగా.. పాక్ నాకౌట్ ఆశలు గల్లంతయ్యాయి.

పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్ (62; 76 బంతుల్లో 5 ఫోర్లు), మహ్మద్ రిజ్వాన్ (46; 77 బంతుల్లో 3 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఓపెనర్లు ఇమామ్ ఉల్ హక్ (10), బాబర్ అజామ్ (23) పరుగులు చేశారు. సల్మాన్ అఘా (19), ఖుష్‌దిల్ షా (38) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3, హార్దిక్ పాండ్య 2, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ పడగొట్టారు.




**భళా భారత బౌలింగ్ దళం**

కీలకమైన మ్యాచ్‌లో తమ చిరకాల ప్రత్యర్థిపై భారత బౌలర్లు విరుచుకుపడ్డారు. బంగ్లాదేశ్‌లో ఐదు వికెట్లు తీసిన సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో ఒక వికెట్‌కే పరిమితమవగా.. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీసి పాకిస్థాన్ నడ్డి విరిచాడు. హార్దిక్ పాండ్యా కీలకమైన రెండు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ తీశారు. భారత బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ వేసి స్కోర్ బోర్డును నియంత్రించారు. ఎక్కడా కూడా భారీ పరుగులు చేసేందుకు పాక్ బ్యాటర్లకు అవకాశం ఇవ్వలేదు.

**హ్యాట్రిక్‌పై భారత్ ఆశలు.. పరువు కోసం పాకిస్థాన్**


ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 2వ తేదీన జరగనున్న చివరి నాకౌట్ మ్యాచ్‌లో భారత జట్టు తలపడనుంది. ఇప్పటికే అనధికారికంగా ఛాంపియన్స్ ట్రోఫీలో ముందడుగు వేసిన భారత జట్టు హ్యాట్రిక్ విజయంతో ట్రోఫీని ఎగరేసుకుపోవాలని భారత జట్టు ఆశిస్తోంది. ఇక వరుసగా రెండు ఓటములు చెందిన పాకిస్థాన్ ఆఖరి లీగ్ మ్యాచ్ ఈనెల 27వ తేదీన బంగ్లాదేశ్‌తో ఆడనుంది. భారత్ చేతిలో ఓడిపోయిన రెండు జట్లు తలపడుతుండడం ఆసక్తికరం.

**రోహిత్ దూకుడు..**

242 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. కానీ కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్‌ను ఆరంభించడం భారత్‌కు కలిసొచ్చింది. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై హిట్ మ్యాన్ ఆరంభం నుంచే తనదైన శైలిలో చెలరేగాడు. క్రీజులో కాసేపే ఉన్నా.. ఓ భారీ సిక్సర్‌తో పాటు మూడు బౌండరీలు బాది భారత ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించాడు. పుల్ షాట్‌తో అతను కొట్టిన భారీ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా ఆడుతున్న రోహిత్ శర్మ(15 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20)ను షాహిన్ షా అఫ్రిది స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు.

**సచిన్ రికార్డ్‌లు బద్దలు**

సచిన్ టెండూల్కర్ 350 ఇన్నింగ్స్‌ల్లో 14వేల పరుగుల మైలురాయి అందుకుంటే కోహ్లీ 287 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. 378 ఇన్నింగ్స్‌ల్లో కుమార సంగక్కర ఈ మైలురాయిని అందుకున్నాడు. విరాట్ కోహ్లీ 13000 పరుగుల నుంచి 14వేల పరుగులు ఫీట్ సాధించేందుకు కేవలం 10 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు.



సెప్టెంబర్ 2023లో ఆసియా కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లోనే కోహ్లీ 13 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు.

అంతేకాకుండా వన్డేలో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్‌గా సచిన్ పేరిట ఉన్న రికార్డ్‌ను రోహిత్ శర్మ అధిగమించాడు. అత్యధిక పరుగులు చేసిన వన్డే ఓపెనర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 15310 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. సనత్ జయసూర్య(12740), క్రిస్ గేల్(10179), ఆడమ్ గిల్‌క్రిస్ట్(9200), సౌరవ్ గంగూలీ(9146)లు ఉన్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన గత మ్యాచ్‌లోనే రోహిత్ శర్మ వన్డేల్లో 11 వేల పరుగుల మైలురాయి అందుకున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీ తర్వాత అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రోహిత్ శర్మ.. వన్డేల్లో ఈ ఫీట్ సాధించేందుకు 14 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఈ జాబితాలో షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో టాప్‌లో ఉండగా.. రోహిత్ 338 సిక్స్‌లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.



**అజారుద్దీన్ రికార్డ్‌కు బీటలు**

అత్యధిక పరుగులు చేసిన వన్డే ఓపెనర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 15310 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. సనత్ జయసూర్య(12740), క్రిస్ గేల్(10179), ఆడమ్ గిల్‌క్రిస్ట్(9200), సౌరవ్ గంగూలీ(9146)లు ఉన్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన గత మ్యాచ్‌లోనే రోహిత్ శర్మ వన్డేల్లో 11 వేల పరుగుల మైలురాయి అందుకున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీ తర్వాత అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రోహిత్ శర్మ.. వన్డేల్లో ఈ ఫీట్ సాధించేందుకు 14 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఈ జాబితాలో షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో టాప్‌లో ఉండగా.. రోహిత్ 338 సిక్స్‌లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

భారత్ తరపున వన్డేలలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఆటగాళ్లు వీరే..

★విరాట్ కోహ్లీ–157
★మహ్మద్ అజారుద్దీన్–156
★సచిన్ టెండూల్కర్–140
★రాహుల్ ద్రవిడ్–124
★సురేష్ రైనా–102

# తెలంగాణలో ఇక కొత్త లిక్కర్ బ్రాండ్లు

**తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్స్‌ను ఆహ్వానించడానికి టీజీబీసీఎల్ (తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్) అవసరమైన చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ఆదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకోవడానికి కొత్త కంపెనీల నుంచి టీజీ బీసీఎల్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. కానీ, టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కానీ కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవని నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తులో జతపరచాలని టీజీ బీసీఎల్ కోరింది. అయితే, తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి టీజీబీసీఎల్ కొందరికి మాత్రమే అనుమతులు ఇచ్చింది. కానీ కొత్త కంపెనీలపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం విధితమే. తాజాగా తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల ఆహ్వానానికి కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. కొత్త దరఖాస్తులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం టీజీ బీసీలకు నిర్దేశించింది. టీజీబీసీఎల్ తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు ఆన్ లైన్ లో పెట్టాలని కూడా టీజీబీసీఎల్ నిర్ణయించింది. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై తుది నిర్ణయం తీసుకోనుంది. అయితే, టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి సరఫరా చేస్తున్న సప్లయర్స్ మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.



# పచ్చని సంసారంల్లో చిచ్చు

**మంచిర్యాల పొలిటికల్ బ్యూరో:** జిల్లాలో గుడుంబా మళ్లీ గుప్పుమంటోంది. గత పది ఏళ్ల క్రితం కనుమరుగైన నాటు సారా.. గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ విచ్చల విడిగా లభిస్తోంది. బెల్టు దుకాణాలపై పోలీసుల నిఘా పెరిగిపోవడంతో బెల్టు షాపు నిర్వాహకులు కొందరు నాటుసారా వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. నాటుసారా విక్రయాలను అడ్డుకోవలసిన పట్టుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో జిల్లాలో నాటు సారా విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నట్టు సమాచారం. పచ్చటి పల్లెల్లో గుడుంబా మళ్లీ గుప్పుమంటుంది. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో విచ్చలవిడిగా తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది. గుడుంబా తయారీదారులు తిరిగి తమ పాత వృత్తికి నైపుణ్యం పెడుతున్నారనే ఆరోపణలు జిల్లాలో వినిపిస్తున్నాయి.

**విచ్చలవిడిగా ముడి సరుకు లభ్యం**

గుడుంబా తయారీకి మత్తు పదార్థాలను వాడుతున్నారు. బెల్లం, పటికతో పాటు జీడి గింజలు, నాగస్వరం బిల్లలు దాంతో పాటు పంటలకు ఎరువుగా వాడే యూరియాను వాడుతున్నట్లు తెలుస్తున్నది. గతంలో విక్రయదారుల నుంచి 5 కిలోల కంటే ఎక్కువ బెల్లం కొనుగోలు చేసినా వారి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉండేది. వాటిని ప్రతి నెలా ఎక్సైజ్ పోలీసులకు ఇవ్వాల్సి ఉండేది. కానీ, ఇప్పుడు ఆ ఆంక్షలు లేకుండా పోయాయి. ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా విక్రయిస్తున్నారు. పెద్ద మొత్తంలో తెప్పించుకునే వారు పక్కనే ఉన్న మహారాష్ట్ర, తదితర ప్రాంతాల నుంచి రైలు మార్గంలో తెచ్చుకుంటున్నట్లు తెలుస్తున్నది.

**పచ్చని సంసారంలో చిచ్చు**

గుడుంబా స్థావరాలపై పోలీసులు నిరంతరం నిఘా పెట్టినప్పటికీ అనేక రహస్య ప్రదేశాల్లో గుడుంబా తయారవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇక జిల్లాలో బెల్ట్ షాపు దందా బార్లను తలపిస్తున్నాయి. పల్లెలు.. పట్టణాలు మారుమూల గ్రామాల్లో యువత, మందుబాబులు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నారు. విచ్చలవిడిగా గ్రామాల్లో దొరికే మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతోంది. రోజంత కష్టం చేసి సంపాదించిన డబ్బు మద్యానికే ఖర్చు చేస్తుండటంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేసి మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తుండడంతో మందుబాబులు మత్తులో మునిగి తేలుతున్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.

బెల్టు దుకాణాలు ఎక్కువగా కిరాణా దుకాణాల్లోనే గుట్టుగా కొనసాగిస్తున్నారు. పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోలోపల గుట్టుగా మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో రాత్రి 10 దాటితే మద్యం దొరకకపోయినా... పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ రాత్రి వెళ్లి తలుపు తట్టినా... మందుబాబులకు మద్యం కొదువ ఉండదు. ధర ఎంతైనా... ఏ రకం మద్యమైనా బెల్టు షాపుల్లో ఇట్టే లభిస్తోంది. ఇలా గ్రామాల్లో అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతోంది. మద్యం మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు.

**గుడుంబా వైపు మొగ్గు చూపుతున్న మందుబాబులు..**

మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కొనాలన్నా రూ.100కు పైగానే ఖర్చవుతుంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరలో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.సాయంత్రం వేళ గుడుంబా సరఫరాదారులు ఉద్యోగుల్లా అవతారమెత్తుతున్నారు. విధులు ముగించుకుని వారు ఇళ్లకు తిరిగి వెళ్తున్న మాదిరిగా బ్యాగులు భుజానికి తగిలించుకొని వాటిల్లోనే గుడుంబా సరఫరా చేస్తున్నారు. దింతో మందుబాబులకు సులభంగా గుడంబా లభ్యమవుతుంది.

**గుడుంబాపై నిఘా కరువు**

జిల్లాలో నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా గుడుంబా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో విచ్చలవిడిగా గుడుంబా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. గుడుంబా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. గుడుంబా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. గుడుంబా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది.

# రా సాబ్‌కు మరింత మసాలా



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి డైరెక్ట్ చేస్తున్న సినిమా 'రాజా సాబ్'. ఈ సినిమాలో ప్రభాస్ లవర్ బాయ్‌గా కనిపించనున్నాడు. ఇప్పటికే భారీ యాక్షన్ సినిమాలతో బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టిన ప్రభాస్.. ఈ సినిమాతో ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు. ఈ సినిమాను దర్శకుడు మారుతు హారర్ కామెడీ జానర్‌లో తెరక్కిస్తున్నాడు. దీంతో ప్రభాస్.. హారర్ కామెడీ సినిమా అనేసరికి ఈ మూవీపై తారాస్థాయి అంచనాలు నెలకొన్నాయి. దానికి తోడు ప్రభాస్‌ను న్యూలుక్‌లో చూపిస్తుండటం ఈ సినిమాకు మరో ప్లస్ పాయింట్‌గా మారింది. అయితే ప్రస్తుతం ఈ సినిమాలో మారుతి కొన్ని మార్పులు చేస్తున్నాడట. మనకు తెలిసి మారుతి సినిమాల్లో హీరో క్యారెక్టర్ కన్నా కమెడియన్స్‌కే ఎక్కువ స్కోప్ ఇస్తాడు. ఇక ఇప్పుడు రాజా సాబ్‌లో కూడా ఆ ప్యాటర్న్ ఫాలో అవుతున్నాడట. మరి ఇంతకీ టాప్ కమెడియన్స్ ఎవరు అంటే.. బ్రహ్మానందం, అలీ లాంటి సీనియర్ లెజెండ్స్‌తో పాటు యంగ్ సెన్సేషన్ వెన్నెల కిషోర్ , సప్తగిరి, గెటప్ శ్రీను లాంటి వాళ్ల తో పాటు కోలీవుడ్ నుంచి యోగిబాబు, వీటీవీ గణేష్‌లను కూడా మారుతి లాక్ చేశాడట.కేవలం హారర్ ఎలిమెంట్స్ మాత్రమే కాదు, ప్రతి సీన్‌లోనూ పంచ్‌లు, సన్నివేశాలు ఆడియెన్స్‌ను కడుపుబ్బా నవ్వించేలా ఉండబోతున్నాయని అంటున్నారు. అంతే కాదు వీరందరూ స్క్రీన్ షేర్ చేసుకున్న సీన్లు హిలేరియస్‌గా వచ్చాయని, వీరి కోసం స్పెషల్ స్క్రిప్ట్ కూడా రాయించినట్లు టాక్. మొత్తానికి మారుతి ప్లాన్ తో వస్తున్నాడు.

## పీపుల్ స్టార్ ట్యాగ్‌పై సందీప్ చెప్పిందిదే..



'పీపుల్ స్టార్' ఈ ట్యాగ్ ప్రస్తుతం తీవ్ర చర్చకు దారితీస్తోంది. సినీ ఇండస్ట్రీలో చిన్నపాటి వివాదానికి కారణమైంది. దీనికి యంగ్ హీరో సందీప్ కిషన్ కేంద్రబిందువుగా ఉన్నారు. సందీప్ 'మజాకా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు. తాజాగా ఈ సినిమా ట్రైల్‌ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. ఇది తన కెరీర్‌లో 30 సినిమాగా వస్తున్న క్రమంలో.. సందీప్ తన పేరు ముందు 'పీపుల్ స్టార్' ట్యాగ్‌ను తగిలించుకున్నాడు. ఈ ఒక్కపనే అతడిని చిక్కుల్లో పడేసింది. పీపుల్ స్టార్ అనేది విప్లవ భావాలపై సినిమాలు చేసి హిట్స్ కొట్టిన ఆర్ నారాయణ మూర్తిదని, ఆయనకు ప్రజలు ఇచ్చిన ట్యాగ్ 'పీపుల్ స్టార్' అని, దానిని డబ్బుల కోసం సినిమాలు చేసే సందీప్ ఎలా పెట్టుకుంటారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. అదే స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి. ఇది కాస్తా చిన్నపాటి వివాదంలా మారడంతో సందీప్ కిషన్

ని ప్ ణ

మూర్తిగారికి ఉందని తనకు తెలియదని చెప్పాడు. తెలిసి ఉంటే అసలు ఆ ట్యాగ్‌నే వాడి ఉండేవాడిని కాదని, ఇప్పుడు ఏం చేయాలో ఆలోచిస్తానని చెప్పాడు. సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఇదే ప్రశ్నను ఓ విలేకరి అడగ్గా.. సందీప్ సమాధానం ఇచ్చాడు. "నారాయణ మూర్తికి ఈ ట్యాగ్ ఉన్న విషయం నాకు తెలియదు. నేను ట్యాగ్‌లపై అసలు ఫోకస్ పెట్టను. ఎవరినీ బాధపెట్టాలన్నది నా ఉద్దేశం కాదు. ఈ ట్యాగ్ నాకు పెట్టిన తర్వాత నారాయణ మూర్తికి ఈ ట్యాగ్ ఉన్న విషయం తెలిసింది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా, తలెత్తకుండా ఏం చేయాలో మేము ఆలోచించాం" అని వివరణ ఇచ్చాడు సందీప్.

## ఓటీటీలో తుంబాడ్ రీరిలీజ్



ప్రస్తుతం మూవీ ఇండస్ట్రీలో రీరిలీజ్‌లు రాజ్యమేలుతున్నాయి. స్టార్ హీరోల సినిమాల్లో మంచి టాక్ సంపాదించిన సినిమాలను రీరిలీజ్ చేస్తున్నారు మేకర్స్. భారీ సంఖ్యలో సినిమాలు రీరిలీజ్ అవుతున్నాయి. ఇప్పటి వరకు థియేటర్లలోనే జరిగిన ఈ రీరిలీజ్ ఫీవర్.. ఇప్పుడు ఓటీటీకి పాకినట్లుంది. ఇదే విధంగా ఇప్పటికే ఒకసారి థియేటర్‌లో రీరిలీజ్ అయిన ఒక సినిమా ఓటీటీలో కూడా రీరిలీజ్ కావడానికి రెడీ అవుతోంది. అదే 'తుంబాడ్'. 2018లో థియేటర్లలో రిలీజైన తుంబాడ్ మూవీకి అప్పట్లో అనుకున్నంత రెస్పాన్స్ రాలేదు. గతేడాది రీరిలీజ్ అయిన ఈ సినిమా ఎవరూ ఊహించని విధంగా రూ.31 కోట్లు కలెక్ట్ చేసి రీరిలీజుల్లోనే ఎక్కువ వసూళ్లు రాబట్టింది. గతంలో తుంబాడ్ రెండు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లో స్ట్రీమింగ్ అయ్యేది. కానీ ఎప్పుడైతే రీరిలీజ్ అన్నారో ఆ టైమ్ లో మాత్రం ఏ ఓటీటీలోనూ తుంబాడ్ కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తుంబాడ్ ఓటీటీలోకి వచ్చింది. ఇప్పటివరకు ఓటీటీలో ఒక సినిమా రీరిలీజ్ అవడం బహుశా ఇదే మొదటి సారి అయుండొచ్చు.వందేళ్లలో అసలు ఎవరూ వెళ్లని చోటుకి ఎళ్లి మరీ ఈ సినిమాను షూటింగ్ జరపడం తోనే అందరినీ ఎట్రాక్ట్ చేసిన తుంబాడ్ టీమ్, ఇప్పుడు దానికి సీక్వెల్ ను ప్లాన్ చేస్తుంది. మరాఠా జానపద కథల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలోని టెక్నికల్ క్వాలిటీస్, విజువల్స్, మ్యూజిక్ అన్నీ సినిమాను మళ్లీ మళ్లీ చూసేలా చేశాయి. తుంబాడ్ లోని విచిత్ర సినిమాటోగ్రఫీ, సౌండ్ స్కేప్, సినిమాను తెరకెక్కించిన పరిసరాలన్నీ నేచురల్ గా ఉండటం వల్ల ఈ సినిమాకు రిపీట్ ఆడియన్స్ ఉన్నారు.

## రూ.700కోట్లతో మహాభారతం





మహాభారతం.. భారతదేశంలోని ఎందరో మహామహా దర్శకులకు, బడాబడా హీరోలకు డ్రీమ్ ప్రాజెక్ట్. కానీ దీనిని తెరపైకి తీసుకురావడానికి మాత్రం ఎవరూ ముందడుగు వేయడం లేదు. తాము ఊహించే రీతిలో మహాభారతాన్ని తెరపైన ఉంచగలమా అనేది వారిలో ప్రధానంగా ఉంటున్న సందేశం. ఈ విషయాన్ని టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాజమౌళి, బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ పలుమార్లు బాహాటంగానే చెప్పారు. అంతేకాకుండా మహాభారతం అనేది ఒకటి, రెండు, మూడు సంవత్సరాల్లో కంప్లీట్ అయ్యే ప్రాజెక్ట్ కాదని, చాలా సుదీర్ఘకాలం పడుతుందని కూడా వారు చెప్పకొచ్చారు. ఎప్పటికైనా మహాభారతాన్ని వెండితెరపై పెడతామని కూడా వారు చెప్పారు. అయితే వారి కంటే ముందే ఈ సినిమా తీసే సాహసం చేస్తున్నారు కన్నడ, తమిళ దర్శకుడు లింగుస్వామి. మహాభారతం మొత్తం తీసే భారం కాకుండా మహాభారతంలోని అర్జునుడు, అభిమన్యుల కథను తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.700 కోట్ల బడ్జెట్‌ను ఖరారు చేసుకున్నారు. ఈ చిత్రం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కించనున్నారు. లింగుస్వామి ఈ చిత్రాన్ని ఎంత వరకు విజయవంతంగా తెరకెక్కిస్తారో, సినిమా విజువల్స్, సాంకేతిక పరిజ్ఞానం ప్రేక్షకుల్ని ఎంతగా ఆకట్టుకుంటాయో అన్నది చూడాలి. మహాభారతంకి సంబంధించిన ఈ భాగం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చేలా ఉంటుందని ఆశిస్తూ, లింగుస్వామి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు మొదలుపెట్టారు.

## ఛాన్స్ వస్తే ముద్దు పెట్టడానికి రెడీ



రీతూ వర్మ.. ప్రస్తుతం టాలీవుడ్ లీడింగ్ హీరోయిన్స్ ఒకరు. భారీస్టార్స్ సరసన కాకుండా ఒక మోస్తరు హీరోల పక్కన నటిస్తూ మంచి మార్కులు అందుకుంటుందీ ముద్దుగుమ్మ. కొత్తకొత్త కథలను, నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలను ఎంచుకుంటూ చిత్రసీమలో తన మార్క్ చూపిస్తోంది. తాజాగా 'మజాకా' సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధయింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆసక్తికర విషయం ఒకటి వెల్లడించింది. ఇప్పటి వరకు ఆన్‌స్కీన్‌పై ముద్దు సీన్లు చేయడంపై స్పందించింది. వాటికి తాను వ్యతిరేకం కాదని చెప్పింది. అలాంటి సన్నివేశాలను తాను ఇప్పటివరకు చేయకపోవడానికి బలమైన కారణం ఉందని తెలిపింది. "ముద్దు సన్నివేశాలకు సంబంధించిన చిత్రాల్లో నటించే అవకాశం నాకు ఇప్పటి వరకు రాలేదు. అందుకే నేను చేయలేదు. ఒకవేళ రానున్న కాలంలో ఎప్పుడైనా కథ డిమాండ్ చేస్తే ఆన్‌స్క్రీన్ ముద్దు పెట్టడానికి నేను రెడీ. అలాంటి సన్నివేశాలు చేయడానికి కూడా నేను ఏమాత్రం ఇబ్బంది పడను. చాలా మంది కొన్ని సినిమాల్లో ఒక అమ్మాయి ఎలాంటి సన్నివేశాలైనా చేయకుండా ఇక అలాంటి సన్నివేశాను సదరు నటి చేయదన్న కంక్లూజన్‌కి వచ్చేస్తారు. ఆ కారణంగానే నా దగ్గరకు అలాంటి కథలు రావట్లేదని అనుకుంటున్నా" అని చెప్పింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.